

బీఆర్ఎస్ కు' గుండాల' రాజీనామా..

బీసీలకు సముచిత స్థానం కల్పించడం లేదంటూ ఆరోపణ

కేసీఆర్ అడుగుజాడల్లోనే 'పెద్ది'.. బీసీలకు అన్యాయం

నవతెలంగాణ -నర్సంపేట

బీఆర్ఎస్ కు, కేయు పాలక మండలి సభ్యుడి పదవికి 'గుండాల' మధన్ కుమార్ రాజీనామా చేశారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మధన్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బీసీ లకు పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వకుండా తీరని ద్రోహం చేశారన్నారు.అదే బాటలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బీసీలకు రిజర్వుడు అయిన మార్కెట్ కమిటీ చైర్మన్ పెదవులు ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. జనాభాలో 50శాతం ఉన్న బీసీ లు , ప్రత్యేకించి ముదిరాజ్ లకు రాజకీయ, నామినేట్ పెదవులు,నిన్న ప్రకటించిన అసెంబ్లీ స్థానాల అభ్యర్థుల జాబితాల్లో నూ కేసీఆర్ సముచిత స్థానం ఇవ్వలేదన్నారు. దీనిని నిరసిస్తూ పదవికి, కేయూ పాలక మండలి సభ్యుడి పదవీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. బీసీలు ఏకమై రాజ్యాధికార పదవులను దక్కించుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మేడారంలో పొట్ట పండగ

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో వనదేవతలు సమ్మక్క సారల మ్మలకు బుధ, గురువారాల్లో మేడారం పూజారులు పొట్టపండగను ఘనంగా ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం నిర్వహించనున్నట్లు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి పూజారులు, ఆదివాసీలు పండించిన వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులను పొట్టదశలో సేకరించి వన దేవతలకు సమర్పించడం ఆనవాయితీ. బుధవారం ఉదయం నుండి గురువారం తెల్లవారుజాము వరకు నిర్వహించే ఈ ఉత్సవానికి పూజారులు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హాజరు కానున్నట్లు తెలిపారు. అందుకు అన్నిరకాల ఏర్పాట్లుచేయాలని పూజారుల సంఘంఅధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు కోరారు.



కాంగ్రెస్ జాబితాలో జాప్యం..

కొన'సాగు'తున్న ప్రక్రియ

బీఆర్ఎస్ ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించగా, కాంగ్రెస్ పార్టీ నేటికీ ఆశావహుల నుండి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియలోనే నిమగ్నమై వుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేవలం ఒకే ఒక్క ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశావహుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తుంది. ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించి, పార్టీ నిర్వహించిన సర్వేల ఆధారంగా పార్టీ అధిష్టానం తొలి జాబితాను విడుదల చేయనుందని తెలుస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ములుగు, భూపాలపల్లి, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, నర్సంపేట నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థులను ఖరారు చేసే అవకాశముందని ప్రచారం జరుగుతుంది. అభ్యర్థుల ప్రకటన విషయంలో జాప్యం జరిగే అవకాశముండడంతో పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తమవుతుంది. 6 నెలల ముందే అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని బహిరంగసభల్లో పార్టీ కీలక నేతలు డిమాండ్ చేసినా ఆచరణలో పార్టీ నాయకత్వం సకాలంలో అభ్యర్థులను ఖరారు చేయలేకపోతోంది.

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా, ఇందులో కేవలం ములుగు నియోజకవర్గం నుండి మాత్రమే కాంగ్రెస్‌కు చెందిన సీతక్క ఎమ్మెల్యేగా ఉన్నారు. జనగామ నియోజకవర్గం నుండి పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్యతోపాటు డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పోటీ పడుతున్నారు. పాలకుర్తి నియోజకవర్గం నుండి అనుమాండ్ల ఝాన్సీరాణి, డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ పోటీ పడుతున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి సింగాపురం ఇందిరా, దొమ్మాటి సాంబయ్య, డాక్టర్ బొల్లెపల్లి క్రిష్ణ పోటీపడుతున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, జనగామ డిసిసి మాజీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి పోటీపడుతున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి మాజీ మంత్రి కొండా సురేఖకు పార్టీ టికెట్ ఖరారైనట్లేనని భావిస్తున్నారు. ఈసారి వరంగల్ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ 'తూర్పు'కు పోటీపడే అవకాశముందని భావిస్తున్నారు. ఇదే నియోజకవర్గం నుండి కత్తి వెంకట స్వామి కూడా దరఖాస్తు చేసుకున్నారు. వర్ధన్నపేట (ఎస్సీ) నియోజకవర్గం నుండి నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య పోటీపడుతుండగా, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. నర్సంపేట నుండి దొంతి మాధవరెడ్డికి పార్టీ టికెట్ ఖరారైనట్లేనని ప్రచారం జరుగుతోంది. భూపాలపల్లి నుండి గండ్ర సత్యనారాయణరావు పార్టీ టికెట్ ఖరారైనట్లేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పరకాల నుండి ఇనుగాల వెంకట్రాంరెడ్డి పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు సైతం పరకాల లేదా భూపాలపల్లి నియోజకవర్గాల్లో పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం నుండి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, బెల్లయ్యనాయక్, నునావత్ రాధ, డాక్టర్ మురళీ నాయక్ తీవ్రంగా పోటీపడుతున్నారు. డోర్నకల్ నుండి రామచంద్రు నాయక్‌తోపాటు, నెహ్రూనాయక్‌లు పోటీపడుతున్నారు. మరో ఎన్ఆర్ఐ సైతం కాంగ్రెస్ టికెట్‌నాశిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.





బిఆర్ఎస్ అసంతృప్తులపై గురి..

బీఆర్ఎస్ ఇప్పటికే తొలి జాబితాను విడుదల చేయడంతో ఆ పార్టీలోని అసంతృప్తులపై సైతం కాంగ్రెస్ గురి పెట్టిందని ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు పార్టీ టికెట్ దక్కలేదు. 'తాటికొండ' గతంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరి డిప్యూటీ సిఎం వరకు ఎదిగారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ నేతలతో సత్సంబంధాలున్నాయి. పార్టీ టికెట్ దక్కకపోతే 'తాటికొండ' కాంగ్రెస్‌లో చేరే అవకాశాలున్నాయని ప్రచారం జరిగినా, సీఎం కేసీఆర్ హామి మేరకు ఆయన పార్టీ మారే అవకాశాలు లేవని ఆయన వర్గీయులు చెబుతున్నారు.

బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ..

కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ పలు నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థుల కోసం వేచి చూస్తున్నట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్, బిజెపిలలో అసంతృప్తితో వున్న నేతల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ నాయకత్వంతో పలువురు నేతలు టచ్‌లో వున్నట్లు సమాచారం. రాజకీయ సమీకరణలలో భాగంగా కాంగ్రెస్ నాయకత్వం సైతం ఈసారి పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిజెపిలో వున్న ఒక కీలక నేత కాంగ్రెస్ పార్టీ టికెట్ ఖరారు చేస్తే చేరడానికి సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. అదే జరిగితే ఒక నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు గట్టి పోటీ తప్పదు. పలు నియోజకవర్గాల్లో టిపిసిసి నాయకత్వం పలువురు ఎన్ఆర్ఐలను రంగంలోకి దించడానికి కూడా ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీ తొలి జాబితాను వేగంగా బహిర్గతం చేయాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక

పారదర్శకంగా జరగాలి

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్

నవతెలంగాణ- కాటారం



గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్ అన్నారు. కాటారం తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అంద జే శారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ నిరాశ్ర యులైన నిలువ నీడలేని నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం లబ్దిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి జాప్యం జరగకూ డదని అన్నారు. రాజకీయ నాయకుల ప్రమేయం ఉండొద్దని, నిజమైన అర్హులను గుర్తించి పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు. లబ్దిదారుల ఎంపిక విష యంలో రాజకీయ నాయకుల జోక్యం కనిపిస్తే తమ సంఘం ఆధ్వర్యంలో మండ లంలోని ఆయా గ్రామాల దరఖాస్తుదారులందరినీ ఏకం చేసి ప్రజాసంఘాల సహకారంతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల బాధ్యుడు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నరసింహుల కాలువ గండ్లను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



లక్నవరం ప్రధాన కాలువలలో ఒకటైన నరసింహుల కాలువ గండ్లను నీటి పారుదలశాఖ అధికారులు మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా అధికారులు రైతులతో మాట్లాడుతూ రైతులే ఒకరికి ఒకరు సమన్వ యంతో నీటి కోసం కాల్వగండ్లను పోల్చుకుంటున్న విధానం బాగుందని అధికా రులు అన్నారు. అయిన ఖర్చును సంబంధిత గుత్తేదారు ద్వారా రైతులకు చెల్లించేవిధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి వరదల శాఖ ఎస్ఈ వెంకటేష్, డీఈ శ్రీనివాస్, ఏఈ ఉపేందర్‌రెడ్డితోపాటు బుసాపురం సర్పంచ్ సింగం శ్రీలత చంద్రయ్య పాల్గొన్నారు.

సెప్టెంబర్ 4న వల్మిడికి సీఎం కేసీఆర్

రూ.100 కోట్లతో పాలకుర్తి, వల్మిడి, బమ్మెర పర్యాటక కేంద్రాలుగా అభివద్ధి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పాలకుర్తి



టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా అభివద్ధి లో భాగంగా సెప్టెంబర్ 4న వల్మిడీలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రతిష్టాపన ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేసేందుకు మంగళవారం మండలంలోని వల్మిడీ ఆలయంలో కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉష, జనగామ డీసీపీ సీతారాంతో కలిసి జిల్లాస్థాయి అధికారులు, పాలకుర్తి నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పాల్గొని మాట్లాడుతూ పాలకుర్తి, వల్మిడి, బొమ్మెర ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. టూరిజం ప్యాకేజీలో పర్యాటక పనులు పూర్తయ్యాయని అన్నారు. వల్మీడీలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని భద్రాద్రి తరహాలో అభివృద్ధి చేశామని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో చారిత్రాత్మకమైన ప్రదేశాలు ఉన్నప్పటికీ గత పాలకులు అభివృద్ధి చేయకుండా విస్మరించారని అన్నారు. భద్రాద్రిని తలపించే విధంగా వల్మీడీలో సీతారామ చంద్ర స్వామి కళ్యాణం జరగాలని అన్నారు. మరో భద్రాద్రిగా, మరో అయోధ్యగా వల్మీడీని తీర్చి దిద్దడమే లక్ష్యమన్నారు. సెప్టెంబర్1 నుండి 4 వరకు జరిగే శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ పునర్ ప్రారంభోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సీఎం కేసీఆర్‌తో పాటు చిన్న జీయర్ స్వామి, మంత్రులు హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్ హాజరవుతున్నారని, సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఇంటింటికి బొట్టు పెట్టే కార్యక్రమాన్ని చేపట్టి కుటుంబ సమేతంగా వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రతిష్టాపన ఉంటుందని అన్నారు. ఆలయ ప్రారంభం సందర్భంగా హాజరయ్యే 30 వేల మందికి ఏర్పాట్లు చేయాలని, ఆలయ ప్రారంభానికి కమిటీలను నియమించామని అన్నారు. అనంతరం ప్రచార రథాలను మంత్రి పరిశీలించారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గంలోని ప్రతినిధులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మె @ 8వ రోజు

భిక్షాటన చేస్తూ వినూత్న నిరసన

నవతెలంగాణ- ములుగు



కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆగస్టు 15న ఇచ్చిన పిలుపులో భాగంగా చేపట్టిన సమ్మె మంగళవారం 8వ రోజు కొనసాగింది. ములుగులో ఏఎన్ఎంలు భిక్షాటన చేసి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మంజుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని వీడడం లేదన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం అందర్నీ రెగ్యులర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దష్టి పెట్టకుండా మొండిగా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్మెంట్ చేస్తామనడం సరికాదన్నారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో 1520 పోస్టులు ప్రకటించి యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచిలుకు పోస్టులు పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు చర్చల అనంతరం ఎలా పెరిగాయని అన్నారు. రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన లెక్కలు తీస్తే ఏఎన్ఎం పోస్టులు పెరగడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. దీనివల్ల ఏఎన్ఎంలు అందరినీ రెగ్యులర్ చేయొచ్చునన్నారు. ఇదే వైద్య ఆరోగ్యశాఖలో గతంలో పారామెడికల్ సిబ్బందిని, మెడికల్ ఆఫీసర్లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేసినప్పటికీ ఏఎన్ఎంల విషయంలో ద్వంద వైఖరి ఎందుకు అవలంభిస్తున్నది అన్నారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు అందరిని రెగ్యులర్ చేయకుంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల, నర్సమ్మ, ఉషా, రమ, శ్రీలత, సమ్మమ్మ భాగ్య, సులోచన తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులతో నాది ఆత్మీయ అనుబంధం

చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ కలెక్టరేట్ లోని టీఎన్‌జీఓస్ భవన్‌లో ఉద్యోగులను మంగళవారం ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ దాస్యం వినయ్ భాస్కర్‌కు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ఉన్నారని అన్నారు. వారందరికీ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్నానని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై తనకు సంపూర్ణమైన అవగాహన ఉందని, తాను కూడా ఉద్యోగుల కుటుంబం నుంచే వచ్చానని చెప్పారు. ఉద్యోగుల పీఆర్సీ తదితర సమస్యలన్నీ త్వరలోనే ముఖ్యమంత్రి పరిష్కరిస్తారని అన్నారు. తన నియోజకవర్గంలోని ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. టీఎన్‌జీఓస్ యూనియన్ సభ్యులు మొదటి నుంచి తమ కుటుంబానికి అండదండలు అందిస్తున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ దాస్యం వినయ్ భాస్కర్ ఉద్యోగులకు నిత్యం అందుబాటులో ఉంటూ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నారనిఅన్నారు. భవిష్యత్తులో దాస్యం ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శనిగరపు శ్యామ్ సుందర్, కత్తి రమేష్, భూఖ్య రాము నాయక్, మొయిజ్ ,లక్ష్మీప్రసాద్, పెన్షనర్ల సంఘం జిల్లా బాధ్యులు సర్వర్ హుస్సేన్, గోవర్ధన్,నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్, జిల్లా నాయకులు సలీం, చీకటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బడి తలుపులు తెరిచేదెన్నడో ?

నవతెలంగాణ -మహాముత్తారం

నేటి బాలలే రేపటి పౌరులని, వారి అభివృద్ధే సమాజ ప్రగతి అన్నారు. వారి భవిష్యత్తుకు ప్రభుత్వం, అధికారులు నిర్దిష్టంగా చర్యలు తీసుకుంటేనే భావిభరతం మరింత ముందుకు సాగుతుంది. కానీ, వాస్తవంగా జరగటం లేదు. ఇందుకు నిదర్శనమే మహ ముత్తారం మండలంలోని ఏజెన్సీ గ్రామమైన రెడ్డిపల్లి గ్రామపంచాయతీ మండల ప్రాథమిక పాఠశాలనే ఉంది. పాఠశాలలో సుమారు 45మంది పిల్లలు ఉంటారు. ఇక్కడికి గత సంవత్సరం వచ్చిన ఒక టీచర్ లాంగ్ లీవ్ పెట్టారు. మరో టీచర్ జూలైలో లీవ్ పెట్టారు. గత నెల 20 రోజుల నుండి ఉపాధ్యాయులు లేక, తలుపులు తెరవక బడికి వచ్చే విద్యార్థులు తలుపు తాళాలను చూసి వెనుతిరుగుతున్నారు. పిల్లల తల్లిదండ్రులు అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి డిప్యూషన్ టీచర్లను నియమించాలని, లేదేంటే జిల్లా కలెక్టర్, డీఈఓను కలుస్తామని గ్రామ సర్పంచ్ భర్త పుల్ సింగ్‌నాయక్ నవతెలంగాణ కు తెలిపారు.



3వ విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనగారెడ్డి

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో 3వ విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ తాసిల్దార్ కార్యాలయం ముందు 3వ విడత లబ్ధిదారులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడారు. 2012-2013లో కాంగ్రెస్ ప్రభుత్వం 1147 మంది లబ్దిదారులకు పట్టాలు ఇచ్చిందన్నారు. ఆ పట్టాలకు మళ్లీ తెలంగాణ ప్రభుత్వం అనేక సర్వేల పేరుతో అర్హులుగా ఎంపిక చేసి జులై 19 స్థానిక జనగామ తహసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ వారి సిబ్బందితో 3వ విడత ఇందిరమ్మ లబ్ధిదారుల వద్ద సమావేశం ఏర్పాటు చేసి డ్రా తీశారని తెలిపారు. అప్పటినుండి నెల రోజులు గడుస్తున్నా ప్రజలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పట్టాలు ఇవ్వకపోతే తాసిల్దార్ కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి పేదలకు అండగా ఎర్రజెండా నిలబడుతుందని అన్నారు. ఇప్పటికైనా జనగామ జిల్లా కలెక్టర్ పేదలకు పట్టాలు ఇవ్వకుంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు నిర్వహించి కలెక్టర్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోతునూరి ఉపేందర్, బోడ నరేందర్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, బొట్ల శ్రావణ్ నాయకులు రమావత్ నిత్యానాయక్, పాము శ్రీకాంత్, కచ్చగళ్ళ వెంకటేష్, సిల్వర్ ఉపేందర్, ఎండి గౌసియా, దామెర అబ్రహం లింకన్, పొన్నాల ఉమ, కొన్ని శాంత ముష్కట్ల జయ, తదితరులు పాల్గొన్నారు.





ములుగులో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు

ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగ జ్యోతి అన్నారు. మంగళశారం హైదరాబాద్ వెళ్లి తనకు ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ బాధ్యతలు అప్పగించినందుకు ములుగు ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్‌ని, తెలంగాణ రాష్ట్ర జల వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్ ,రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రణాళికా సంఘం చైర్మన్ వినోద్ కుమార్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రెడ్ కో ఛైర్మెన్ వై సతీష్‌రెడ్డిని వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఆమె గెలుపునకు తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



సరుకుల్లో నాణ్యత లేకుంటే ఏజెన్సీలు రద్దు చేస్తాం : ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 32 కస్టర్లలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, స్పోర్ట్స్ స్కూల్స్, కళాశాలలకు సరఫరా చేసే సరుకులు నాణ్యత లేకుంటే ఏజెన్సీని రద్దు చేస్తామని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం సమావేశపు గదిలో టెండర్లను ఓపెన్ చేశారు. అనంతరం పీఓ మాట్లాడుతూ ఆరు రకాలు చికెన్, కోడిగుడ్లు, కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు ఏడాది పొడువునా కేటాయించిన క్లస్టర్ పరిధి గిరిజన విద్యాసంస్థలకు సరఫరా చేసేందుకు ఒక్కో టెండర్ ఫారానికి రూ.30వేలు ఈఎండీలు చెల్లించి టెండర్లు వేశారని అన్నారు. ఈ టెండర్లలో 19 దరఖాస్తులకు ఈఎండీ డీడీలు ఉండగా ఒక టెండర్ ఫారానికి డీడీ లేకపోవడంతో దానిని రద్దు చేశామన్నారు. మీకు ఇచ్చిన ధరలకు లోబడి సరఫరాను సక్రమంగా చేయాల్సి ఉందన్నారు. నాణ్యత లేకుండా, కల్తీ వంటివి సరఫరా చేస్తే వెంటనే ఏజెన్సీ రద్దు చేయడంతో పాటు లైసెన్స్‌లు కూడా రద్దు చేస్తామన్నారు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందుతుందా లేదా అని డీడీ, ఏటీడీఓలు నిత్యం పర్యవేక్షణలు చేస్తూ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. హెచ్‌డబ్ల్యూఓలు సైతం కాంట్రాక్టర్ సరఫరా చేసే సరుకులను తనిఖీ చేసిన తర్వాతనే లోనికి అనుమతించాలన్నారు. రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీడీ పోచం, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఏటీడీఓ దేశిరాం, ఉమ్మడి వరంగల్ జిల్లా హెచ్‌డబ్ల్యూఓలు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మళ్లీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని ప్రకటించిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ తీశారు. మంగళవారం గాంధీనగర్ గ్రామం నుండి భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ తీయగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణరెడ్డి గాంధీనగర్ గ్రామంలో కార్యకర్తలతో మాట్లాడి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివద్ధి చేసిన గండ్ర వెంకట రమణారెడ్డి సేవలను గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్ళీ భూపాలపల్లి టికెట్ ఇవ్వడం హర్షనీయం అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు అన్నారు. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రరెడ్డి, సర్పంచులు నడిపెల్లి మధుసూదన్‌రావు, గాని దేవేందర్‌గౌడ్, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్‌గౌడ్, మంద అశోక్ రెడ్డి, చెన్నూరి రమాదేవి మధుకర్. సుధర్మ మలహల్రావు, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్, నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రకు శుభాకాంక్షలు : సర్పంచ్

నవతెలంగాణ-చిట్యాల

భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డికి టికెట్ ఎంపిక చేయడం పట్ల సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణ చందర్రావు, బీఆర్ఎస్ నాయకులు చేరి రవీందర్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పరకాలలోని గండ్ర వెంకటరమణారెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు భూపాలపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు గండ్ర వెంకట రమణ రెడ్డి దోహదపడతాడని అన్నారు. రానున్న ఎన్నికల్లో వెంకటరమణరెడ్డి విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు : పుట్ట

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి అవకాశం కల్పించినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నవతెలంగాణ-టేకుమట్ల

స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గండ్ర వెంకట రమణారెడ్డిని మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మాట్లాడుతూ 2023 లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో భూపాలపల్లి లో గండ్ర వెంకట రమణారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐలయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచులు నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి,చదువు మధుర మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సంగి రవి, పింగిలి వెంకటేశ్వర రెడ్డి, పెరుమల్ల చంద్రకళ మొగిలి, బిక్కినేని అనిత సంపత్ రావు, గంధం వజ్రాసారయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కూర సురేందర్ రెడ్డి, మండల నాయకులు తోట గట్టయ్య, మంద రవీందర్, బందెల నరేష్, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేని కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ-చిట్యాల

భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే టికెట్లలో భూపాలపల్లి శాసనసభ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణరెడ్డిని ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారుజ జడల్ పేట సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, పిఎసియస్ వైస్ చైర్మన్ ఎరుగొండ గణపతి, మండల ప్రధాన కార్యదర్శి మన్నేము శ్రీనివాస్, గోపాల్పూర్ సర్పంచ్ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చిలుముల వసంత చారి, బీసీ నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా




నవతెలంగాణ-భూపాలపల్లి

రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని ప్రగతిభవన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్దకు దివ్యాంగులు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా అవసరమైన వాహనాలు ఇతర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో గిరి అడవి ప్రాంతంలో ఒక ఓటర్ కోసం కూడా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పోలింగ్ రోజున ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు సెలవు ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా వద్ధులకు , వితంతువులకు, వివిధ వర్గాల వారికి సామూహిక పింఛన్లను అందిస్తుందని అన్నారు. 10 సంవత్సరాల క్రితం దేశంలో 30శాతం గ్రామాలలో విద్యుత్తు ఉండేది కాదని, అన్ని వర్గాల వారికి విద్యుత్ కోతలు ఉండేవని, ప్రస్తుతం నిరంతరాయ విద్యుత్ సరఫరా జరుగుతుందని అన్నారు. 1991లో భూపాల్‌పల్లిలో కేవలం 4000 జనాభా మాత్రమే ఉండేదని, నేడు లక్షకు పైగా జనాభా చేరుకుందని తెలిపారు. గతంలో ఉన్న విష జ్వరాల చావులు నేడు లేవని, వైద్య వ్యవస్థను బలోపేతం చేసుకున్నామని అన్నారు. విద్యా అవస్థలు మార్పులు తీసుకుని వస్తున్నామని, ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొని గెలిపించిన ప్రభుత్వం ద్వారా ఇదంతా సాధ్యమైందని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. స్వీప్ నోడల్ అధికారి జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలపాలి

ఆర్డీఓ కె సత్యపాల్‌రెడ్డి

నవతెలంగాణ- ములుగు



జారీచేసిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆర్డీఓ కె సత్యపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహసీల్దార్ ఎస్ విజయభాస్కర్‌తో కలసి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ములుగు నియోజక వర్గంలోని మొత్తం 212068 జనరల్ ఓటర్లు, 10 ఎన్ఆర్ఐ ఓటర్లు, 210 సర్వీస్ ఓటర్ల ముసాయిదాను సిద్ధం చేసి ప్రచురించామన్నారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలు తెలపడానికి అగస్టు 21 నుండి సెప్టెంబర్ 19 వరకు గడువు ఉందన్నారు. వచ్చిన అక్షేపణ లను విచారణ చేసి సెప్టెంబర్ 28 నాటికి అభ్యంతరాలను పరిశీలిస్తామని, అక్టోబర్ 1న తుది ప్రచురణ కొరకు ఎలక్షన్ కమీషన్ అనుమతిని పొంది, అక్టోబర్ 4న తుది జాబితా ప్రచురిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సీహెచ్ భాస్కర్ రెడ్డి(బీజేపీ), చాంద్ బాషా(కాంగ్రెస్), బాదం ప్రవీణ్(బీఆర్ఎస్), జంపాల రవీందర్(సీపీఐ), నరేష్(బీఎస్పీ), ఎ తిరుపతి (వైఎస్సార్ సీపీ), ఎలక్షన్ సెల్ డీటీలు విజయ్‌కుమార్, ఆనిస్ ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

అటవీ అనుమతులు మంజూరు చేసిన అధికారులకు కృతజ్ఞతలు : జెడ్పీ చైర్మన్లు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని పెద్దతూండ్ల నుండి భూపాలపల్లి రహదారికి అటవీ అను మతులు మంజూరు చేసిన అటవీశాఖ ఉన్నతాధికారులను మంగళవారం పెద్దపల్లి, భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్లు పుట్ట మదు, జక్కు శ్రీ హర్షిని ఫారెస్ట్ భవన్ లోని కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ జెనరల్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ త్రినాథ్ కుమార్, ప్రధాన అటవీ ముఖ్య రక్షణాధికారి రాకేష్ మోహన్ డొబ్రియాల్, ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ మోహన్ సి పార్గెయిన్‌ను కలిసి విజ్ఞప్తి చేయగా అనుమతులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అటవీ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేయాలనుకునే వారు అనుమతుల కోసం ప్రయత్నం చేయాలని వారు అభినందించారు. బీఆరెస్ యువనాయకుడు జక్కు రాకేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ ఉన్నారు.

ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి

జిల్లా వైద్యాధికారి ఆలం అప్పయ్య

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మహిళా క్లినిక్ ద్వారా మహిళలు ఉచిత వైద్య సేవలు, పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. అనంతరం ప్రతి మంగళవారం చేపట్టే ఆరోగ్య మహిళా క్లినిక్‌కు వచ్చిన మహిళలతో వైద్య సేవలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుందన్నారు. మహిళలకు ఎలాంటి సమస్యలున్నా ఈ ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. వయోజనులు బీపీ, షుగర్ తరుచూ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సుమలత, ఏఎన్ఎంలు గీత, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాస్, ఆశ కార్యకర్త అరుణ, సరిత, కాళిక, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన ఆదివాసి సంఘం

నవతెలంగాణ-మంగపేట

ఇటీవల మంగపేట నూతన తహసీల్దార్‌గా విధుల్లో చేరిన బైరి వీరాస్వామిని మండలంలోని ఆదివాసి సంఘాల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరాస్వామికి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండలంలో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ, తుడుందెబ్బ జిల్లా నాయకులు అన్నెబోయిన సమ్మయ్య, ఆదివాసి జిల్లా రైతు సంఘ అధ్యక్షులు, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ తోలెం నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈనెల 25, నుడి 27 వరకు గోదావరిఖని ఏరియలో జరుగుతున్న ఏఐటీయూసీ 16వ మహాసభల్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1942 నుండి ఏఐటీయూసీ అనేక పోరాటాలు నిర్వహించిందని, విజయాలతో పాటు అనేక హక్కులు సాధించుకున్నామనితెలిపారు. ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో పాటు అనేక భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చిస్తారని తెలిపారు. సింగరేణి ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా పోరాడే దిశగా ఈ సమావేశాలలో నిర్ణయించడం జరుగుతుందని రాజ్‌కుమార్ తెలిపారు. ఈ మహాసభలకు భూపాలపల్లి ఏరియాలో కార్మికులంతా నాయకులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఎం రామచందర్, శ్రీనివాస్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ గ్రామపంచాయతి పరిధి పీవీనగర్ గిరిజన తండాలో మానేరు వరద ఉధృతికి నిటమునిగిన 80మంది నిరుపేద కుటుంబాలకు మంథని ఎమ్మెల్యే అండగా నిలిచారు. మంగళవారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బొడ్డు రాధకృష్ణను కరింనగర్‌లోని చల్మెడ హాస్పిటల్‌కు పంపించి ,మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌తో మాట్లాడారు. వైద్య ఫీజులో రాయితీ ఇప్పించినట్లు తెలిపారు. గ్రామంలో చదువు మానేసిన వారు తిరిగి పాఠశాలల్లో చేరాలని, చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని అన్నారు. ఎవరైనా చదువుకున్న వారు ఖాళీగా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పూర్తి బాధ్యత తామే చూసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం : బీఆర్ఎస్

నవతెలంగాణ- ములుగు



కెసిఆర్ ప్రకటించిన ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండలంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాగజ్యోతి అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తూ కేసీఆర్ కి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, తెలంగాణ రాష్ట్ర రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా అర్హతలు ఉండి ప్రజా ఉద్యమ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చి ములుగు అభ్యర్థిత్వాన్ని ఆదివాసి బిడ్డ నాగజ్యోతికి అవకాశం ఇవ్వడం హర్షనీయమన్నారు. ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని కలలుగన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలన్నారు. బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు శీలం మధు, ములుగు పిఎసిఎస్ డైరెక్టర్ బైకాని సాగర్, ములుగు మండల టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ముడతనపల్లి మోహన్, ఇంచర్ల సర్పంచ్ మోరే రాజయ్య, మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాందాస్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వెంకటేష్, మాదం సాగర్ ఊట్ల మోహన్, గడ్డం భద్రయ్య, కనకం లింగమూర్తి, మహమ్మద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.


మంథనిలో సమరానికి సిద్ధం కండి : బీఆర్ఎస్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలో రాపల్లికోటలో సోమవారం రాత్రి పుట్ట మధన్న గెలుపే లక్ష్యంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిరణ్ పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో మంథని నియోజకవర్గంలో బానిస పాలనను అంతమొందించి సుపరిపాలన దిశగా అడుగులు వేయాలని అన్నారు. అందుకు ప్రజా బాంధవుడు పుట్ట మదన్నను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించి చట్ట సభలకు పంపాలని కోరారు. 40 సంవత్సరాల వారసత్వ పాలనకు చమరగీతం పాడాలని అన్నారు. ఈ ప్రాంతాన్ని దశబ్దకాలాలపాటు పరిపాలించిన వారు రాపల్లి కోటకు ఏం చేశారో ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే సమ్మయ్య, ఐలయ్య, వెంకటస్వామి భాస్కర్, సదాశివ పాల్గొన్నారు.

కులవృత్తులకు రూ.లక్షతో చేయూత : ఎంపీపీ

నవతెలంగాణ - ములుగు



బీఆర్ఎస్ ప్రభుత్వంలో కులవృత్తులకు ప్రాధాన్యత ఇస్తూ కులవత్తుల పై ఆధార పడిన వారికి లక్ష రూపాయల తో చేయూతనిస్తున్నట్టు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యా లయంలో 14కులాలకు చెందిన 59మంది లబ్ధిదారులకు ఒక్కరికి రూ.లక్ష విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాలు కులవృత్తులను ప్రోత్సహించ కపోవడంతో కులవృత్తులు కనుమరుగయ్యాయన్నారు. స్వరాష్ట్రంలో వారికి ప్రోత్సాహకంగా లక్ష రూపాయలు బ్యాంకు లింకేజీ లేకుండా రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. గౌడ కులస్తుల కోసం ఈత తాటి వనాలు నాటి, చెట్టు పన్ను మాఫీ,చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు గాయపడ్డ గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచినట్టు తెలిపారు. చేనేత కార్మికులకు ఆదుకోవడానికి పెన్షన్ ఇవ్వడం, 50 శాతం సబ్సిడీపై నూలు అందజేయడం, బతుకమ్మ పండుగ చీర పంపిణీ కార్యక్రమం భాగంగా చేనేత కార్మికులకు చీరల నేయడం వల్ల ఉపాధి కల్పించారని అన్నారు. యాదవులకు గొర్ల పంపిణీ, గంగపుత్రులకు,ముదిరాజ్ లకు చేపల పంపిణీ చేపట్టి కులవత్తుల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి ని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి మళ్ళీ విజయం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జన్నా రవు శ్రీను, బిసి వెల్ఫర్ అధికారి లక్షన్, ఎంపీడీఓ ఇక్బాల్, సూపరిడెంట్ భాస్కర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-టేకుమట్ల

రాబోయే అసెంబ్లీ ఎన్నికల ముందే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఎస్‌టియు మండల బాధ్యులు బుచ్చి రాములు, గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దీర్ఘకాలంగా పేరుకుపోయిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు, పీఆర్సీ బకాయిలు, కేజీబీవీ ఉపాధ్యాయుల పే స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదయ్య, నాగరాజు, విద్యారాణి, రూప శ్రీ,రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తగ్గుతున్న పెట్టుబడి.. పెరుగుతున్న దిగుబడి : ఏవో సతీష్

నవతెలంగాణ -మహాముత్తారం

ప్రత్యామ్నాయంగా ఇఫ్కో కంపెనీ తయారుచేసిన నానో యూరియా, నానో డిఏపి, ద్రవరూప ఎరువులపై మంగళవారం రైతులకు మహాముత్తారం ఏవో సతీష్ అవగాహన కల్పించారు. మండల పరిధి రైతులు వరి, పత్తి, మిరప ఇతర పంటలలోనైనా నానో యూరియాను పొడి యూరియా బస్తాలను 50శాతం వరకు తగ్గించవచ్చని అన్నారు. 2మి.లీ, 4మి.లీ నాను యూరియా ఒక లీటరు నీటిలో కలిపి వాడొచ్చని అన్నారు. పంట పిలక దశలో, యూరియా భూత దశలో రెండుసార్లు పిచికారి చేసి పైపాటుకు వేసే యూరియా అమ్మోనియాను తగ్గించొచ్చని అన్నారు. దీనిని ఉపయోగించే ముందు బాటిల్ లోను బాగా కుదిపిన తర్వాత వాడాలన్నారు. మంచు లేని సమయంలో ఉదయం గానీ సాయంత్రం గానీ వాడాలని సూచించారు. ఫేస్ మాస్క్, గ్లౌజులు వేసుకుని పిచికారి చేయాలని అన్నారు. దీనిని పిల్లలు, పెంపుడు జంతువులకు దూరంగా ఉంచాలన్నారు. నానో యూరియా వాడి పైపాటు యూరియాపై ఖర్చు తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

నూతన తాసిల్దార్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండల నూతన తాసిల్దార్ శ్రీనివాస్‌ను కాంగ్రెస్ నాయకులు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు పక్కల సడవాలి, టీపీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, కాంగ్రెస్ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు జాడి రాజయ్య, మేకల మల్లయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటేష్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల ప్రదేశంను ఎంపీడీఓ సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని అంబటిపెల్లి గ్రామంలో మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ రవీంద్రనాథ్ హరితహారం కార్యక్రమం కింద సంపద వనాలు ఏర్పాటు చేస్తున్న పని ప్రదేశాన్ని సందర్శించారు. మొక్కలు నాటుతున్న తీరును పరిశీలించి ఫీల్డ్ అసిస్టెంట్ రాజబాబుకు పలు సూచనలు జారీ చేశారు. వారి వెంట ఉపాధి హామీ ఏపీఓ రమేష్, సాంకేతిక సహాయకులు కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజబాబు తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రామకిష్టాపూర్ టీ గ్రామ శివారులో మంగళవారం స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన అన్ని కాగితాలు, డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలించి లేనివారికి జరిమానాలు విధించారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన కాగితాలు అన్ని కలిగి ఉండాలని ఎస్సై సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని వాహనదారులకు సూచించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ సుమన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హేమాచలుని శాంతి కళ్యాణం

నవతెలంగాణ-మంగపేట

రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనసింహస్వామి వారి దేవస్థానంలో మంగళవారం స్వామి వారి శాంతి కళ్యాణం నిర్వహించారు. శ్రీ లక్ష్మీనసింహ స్వామి తిరు నక్షత్రం స్వాతి నక్షత్రం కావడంతో ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజు ఆలయంలో శాంతి కళ్యాణం నిర్వహిస్తారు. మంగళవారం ఉదయం ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామి వారి శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీహేమాచల లక్ష్మీ నసింహస్వామి ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రవణం సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ, అర్చకులు కారంపూడి పవన్ కుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర్ చందు శర్మ, వెంకటనారాయణ శర్మ, మురళీక్రిష్ణమాచార్యులు, ఆలయ ఉద్యోగులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సబ్‌సెంటర్‌ను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్లు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి ఉపకేంద్రం (పల్లె దావకాన) రాంపూర్ సెంటర్‌ను ట్రేని కలెక్టర్ల బందం మంగళవారం పరిశీలించారు. పల్లె దావకానలో అందే సేవలను గురించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ, రోజు నిర్వహించే ఓపి సేవలు, వ్యాధులు, చికిత్స నిర్వహణ, జనన, మరణాల గురించి ఇతర అంశాల గురించి క్షుణ్ణంగా పరిశీలించి డాక్టర్ శశికుమార్, నవీన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కూచన ప్రకాష్, మేడపల్లి హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, పర్వేజ్, దివ్య, ఆశాలు సుజాత, శారద, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

బుధవారం 23, ఆగస్టు 2023

నిట్ స్నాతకోత్సవానికి పద్మభూషణ్ డాక్టర్ విజయ్‌కుమార్ సరస్వత్



నవతెలంగాణ కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు నిర్వహించే స్నాతకోత్సవ వేడుకను సెప్టెంబర్ 16న నిర్వహిస్తుండగా, 21వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా పరిశోధన రంగంలో విస్తృతమైన అనుభవం కలిగిన పద్మభూషణ్ డాక్టర్ విజయ్ కుమార్ సరస్వత్ హాజరుకానున్నారు. ఆయన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కార్యదర్శిగా, జాతీయ ప్రణాళికా సంఘం ఎన్‌ఐటిఐ ఆయోగ్ సభ్యునిగా విధులు నిర్వహించారు. దేశం అభివృద్ధి, సైన్స్, టెక్నాలజీ, దేశ రక్షణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో అసాధారణ నైపుణ్యం, డాక్టర్ విజయ్‌కుమార్ అంకితభావం నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్గా విధులు నిర్వహించారు. నిట్ వరంగల్ స్నాతకోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విజయ్‌కుమార్ సరస్వత్ రావడం విద్యార్థుల్లో మరింత నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుంది.

దొమ్మర కాలనీలో చేతి పంపు రిపేర్

స్పందించిన కార్పోరేషన్ అధికారులు

కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్, కాలనీవాసులు

'నవతెలంగాణ'కు స్పందన



నవతెలంగాణ-హసన్‌పర్తి

కార్పొరేషన్ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఏడాదికాలంగా చేతి పంపు పనిచేయక నానా ఇబ్బందులు పడుతున్న హసన్‌పర్తి దొమ్మర కాలనీ వాసుల సమస్య పరిష్కారానికి కార్పొరేషన్ ఉన్నతాధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. కార్పొరేషన్ ఏఈ దొడ్డపాటి హరికుమార్, కార్పొరేషన్ సిబ్బందిని పురమాయించి దొమ్మర కాలనీలో పాడైన చేతిపంపును రిపేరుచేసి సమస్యను పరిష్కరించారు. కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ కాలనీవాసుల సమస్య పరిష్కారానికి సహకరించిన కార్పోరేషన్ అధికారులకు, 'నవతెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి దొమ్మర కాలనీలో గత ఏడాదికాలంగా చేతి పంపు పాడై కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని 'నవతెలంగాణ' దిన పత్రికలో మంగళవారం దొమ్మర కాలనీలో నిరుపయోగంగా ఉన్న బోరు... ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు, పట్టించుకోని కార్పోరేషన్ అధికారులుఅనే కథనంపై ప్రచురితమైన వార్తకు కార్పోరేషన్ ఉన్నతాధికారులు స్పందించారు. ఇదేరోజు సంబంధిత శాఖ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డివిజన్ ఏఈ దొడ్డపాటి హరికుమార్‌తో పాటు కార్పోరేషన్ సిబ్బందిని పురమాయించారు. వెంటనే ఏఈ దొడ్డపాటి హరికుమార్ బోరు రిపేర్ సిబ్బందిని పురమాయించి చేతి పంపును రిపేరు చేసి కాలనీ ప్రజల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. విషయం తెలిసిన స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ కాలనీలో రిపేరు చేసిన చేతి పంపును పరిశీలించారు. కాలనీవాసుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న కార్పోరేషన్ ఏఈ దొడ్డపాటి హరికుమార్, వాటర్‌మెన్ దామోదర్, కార్పోరేషన్ ఉన్నతాధికారులకు, నవతెలంగాణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కోచ్ ఫ్యాక్టరీకై మరోసారి పోరాటాలకు సిద్ధమవుదాం



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ చూపిన పోరాట స్ఫూర్తితోనే ముందుకుసాగి ప్రత్యేకరాష్ట్రాన్ని సాధించుకోన్నామని రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని రైల్వే కమ్యూనిటీ హాల్లో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో చైర్మన్ కోండ్ర నర్సింగరావు అధ్యక్షతన మంగళవారం ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్, లౌకిక ప్రజాస్వామికవాది జహీరుద్దీన్‌అలీఖాన్ల సంస్మరణ సభను నిర్వహించి కవులు, కళాకారులు, సామాజిక వేత్తలు, మాట, ఆట పాటలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో ముఖ్యఅతిథి చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ గదర్ కార్మికుల హక్కులు, బడుగు,బలహీనవర్గాల ప్రజలకోసం అహర్నిశలు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆలోచన విధానాలతో పోరాడారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం లో గద్దర్ తన ఆట,పాటలతో లౌకిక ప్రజాస్వామికవాది, ఉర్దూ పత్రిక సంపాదకులు జహీరుద్దీన్ అలీఖాన్ ప్రాంత రాజకీయ పార్టీలు, ప్రజలను ఉద్యమంలో ముందుకు నడపారన్నారు. రాష్ట్ర విభజన సమయంలో అమలు పరిచిన కాజీపేట రైల్వే జంక్షన్కు మంజూరైన రైల్వేఫ్యాక్టరీ కోసం, ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు పార్టీలకు అతీతంగా మరో పోరాటానికి అందరం సిద్ధమవుదామన్నారు.

గద్దర్ విగ్రహం ఏర్పాటుకు సహకారమందిస్తా : దాస్యం

నగరంలో గద్దర్ విగ్రహం ఏర్పాటుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ గద్దర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. ప్రజాయుద్ధ నౌక, ప్రజావాగ్గేయకారుడు గద్దర్ తన జీవితాంతం, దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పరితపించాడని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆకాంక్షలైన దోపిడి పీడనలేని సమసమాజ సాధనకు కవులు, కళాకారులు కషి చేయాలని పేర్కొన్నారు. గద్దరన్న పాట రాకేట్ కంటే విలువైందన్నారు. గద్దర్ చిత్రపటాన్ని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయించాలన్నారు. స్థానిక గద్దర్ సాంబన్న కళా బందం ఆయనను, అమరులను స్మరిస్తూ పాటలు పాడారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండ రామ్, ప్రొఫెసర్ వెంకటనారాయణ, గాదె ఇన్నయ్య, విమలక్క, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్, రైల్వే ఓబీసీ జోనల్ అధ్యక్షుడు సంతోష్ కుమార్, తెలంగాణ ఎంప్లాయిస్ జాక్ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, యూనివర్సిటీ జాక్ అధ్యక్షుడు మంద వీరస్వామి, రావు పద్మ అమరేందర్‌రెడ్డి, కూరాకుల భారతి, ఈశ్వర్‌సింగ్, పుట్ట రవి, జీడిసారయ్య,అప్పారావు, పలపు సమ్మయ్య పద్వీరాజ్, ప్రజా సంఘాల ప్రతినిధులు, రైల్వేకార్మికులు, కవులు, కళాకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే భవన నిర్మాణ అనుమతులు



నవతెలంగాణ-వరంగల్

టీఎస్ బిపాస్ నిబంధనల ప్రకారమే భవన నిర్మాణ అనుమతుల జారీ చేయడం జరుగుతుందని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన గ్రేటర్ వరంగల్ పరిధిలోని టీఎస్ బీపాస్ కింద ఇంటి నిర్మాణం మంజూరు కొరకు ఉర్స్ ముకుందా కాలనీ, గవిచర్ల, గుంటూరుపల్లి ప్రాంతంలో, ఓ సిటీ, కాశిబుగ్గ తదితర ప్రాంతాల్లో స్థలాలను కమిషనర్ పరిశీలించి, టీఎస్ బిపాస్ లోనే భవన నిర్మాణ అనుమతులు పొంది నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎలాంటి డివియేషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని, లేనిచో కఠినచర్యలు తీసుకుంటా మని చెప్పారు.కమిషనర్ వెంట సిపి వెంకన్న, ఏసీపీ బషీర్, తదితరులు ఉన్నారు.

25 నుండి వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల ప్రదర్శన

పైలెట్ ప్రాజెక్టు క్రింద రూ.75 కోట్ల యూనిట్‌ల పంపిణీ

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 25,26న వ్యవసాయ ఆధునిక యాంత్రీకరణ పరికరాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేసిన మేరకు నర్సంపేట నియోజకవర్గ రైతులకు 50శాతం సబ్సిడీపై రూ.75 కోట్ల విలువచేసే ఆధునిక యాంత్రీకరణ పరికరాలు, పనిముట్లను ప్రత్యేకంగా మంజూరు చేశారన్నారు. ఈ మేరకు రూ.37.5 కోట్లు విడుదల చేశారన్నారు. 63 వేల మంది రైతులకు వివిధ రకాలైన వ్యవసాయ పనిముట్లు పరికరాలు, యంత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో ఘననీయమైన పంటోత్పత్తులు సాధించి నూతన ఒరవడిని సష్టించబోతున్నారన్నారు.వ్యవసాయ యాంత్రీకరణ పథకంతో నూతన సాంకేతికతతో రైతులు అద్భుత ఫలితాలు సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

పంట నష్టపరిహారం పంపిణీ

మార్చి, ఏప్రిల్‌లో వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు వివిధ పంటలపై ఎకరాకు రూ.10 వేల చొప్పున దాదాపు రూ.42 కోట్లను 32,636 మంది రైతులకు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలో విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలు (ఎఫ్పీవో) గత సంవత్సరంలో ధాన్యం కొనుగోలుపై దాదాపు రూ.73 లక్షల కమిషన్ కూడా చెక్కుల రూపంలో అందజేస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 38 ఎఫ్పీవోలు వివిధ వ్యాపారాలు నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహిస్తూ రైతులకు చేయూత నివ్వడమే కాకుండా వాదోడుగా ఉంటూ చిన్న సన్న కారు రైతులు ఆర్థిక పరిపుష్టతను సాధించడానికి తోడ్పడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతులు, రైతుబంధుసమితి సభ్యులు, గ్రామ కోఆర్డినేటర్లు, మండల కోఆర్డినేటర్లు, జిల్లా కార్యవర్గం, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ స్థాయిలో ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వయోవృద్ధులకు ఈవీఎంపై అవగాహన కల్పించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

వయోవృద్ధులకు ఈవీఎంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. గత ఎన్నికల ఓటింగ్‌ను పరిశీలించినట్లయితే నర్సంపేట నియోజకవర్గంలో 90శాతం ఓటింగ్ జరిగిందని అదే తూర్పు నియోజకవర్గంలో 73శాతం మంది మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారని, నర్సంపేట ఓటర్లను ఆదర్శంగా తీసుకుని వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు పూర్తి స్థాయి ఓటింగ్‌లో పాల్గొనడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటరీ లను ఏర్పాటు చేసి వృద్ధులు, పీడబ్ల్యుడీ ఓటర్లకు సహాయ సహకారాలు అందించ డం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రంలో వృద్ధులకు వీల్‌చైర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో హోం ఓటింగ్ ను ఎన్నికల నియమనిబంధనలలో పొందు పరచడం జరిగిందని, ఇందు కోసం పీడబ్ల్యుడీలు 40శాతం కంటే ఎక్కువగా ఉన్న వాళ్లు, అలాగే వృద్ధులకు 80ఏళ్లు పైబడిన వారి కోసం హోం ఓటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఈ హోం ఓటింగ్‌కి ఎలక్షన్ ఓటింగ్ రోజుకు 5 రోజుల ముందుగానే 12డీ ఫాం ద్వారా అప్లై చేసినట్లయితే వారు ఇంటి నుండి ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు.

రానున్న ఎన్నికల్లో మీ ఇంట్లో, మీ మీ పరిసర ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఉన్నట్లు అయితే వారితో ఓటు నమోదు చేయించి ఓటరుకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ గత ఓటింగ్‌లో వారివారి అనుభవాలను, వారి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది.ఎలక్ట్రాన్ ఓటింగ్ యంత్రం ద్వారా సీనియర్ సిటిజన్స్‌కి ఓటింగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ఈవీఎం, వీవీప్యాట్ ద్వారా ఓటింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీనియర్ సిటిజన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం సీనియర్ సిటిజన్స్ కి పూలమాలలతో, శాలువాలతో గౌరవంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ స్వీప్ నోడల్ ఆఫీసర్ నర్సింహమూర్తి, డీడబ్ల్యూఓశారద, ఎలక్షన్ సూపర్డెంట్ విశ్వ నారాయణ, మల్లారెడ్డి జగన్మోహన్ రెడ్డి తదితర సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

జాతీయ కార్యక్రమాల సూచికల ప్రకారం పూర్తి చేయాలి

కేంద్ర ఆరోగ్య అధికారి డాక్టర్ మైకేల్



నవతెలంగాణ-మట్టెవాడ

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సూచికల ప్రకారం 100 శాతం పూర్తిచేయాలని కేంద్ర ఆరోగ్య ప్రత్యేక అధికారి డాక్టర్ మెఖేల్ వైద్య సిబ్బందికి సూచించారు. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కీర్తినగర్ లోని యూపీహెచ్‌సీని మంగళవారం పర్యవేక్షించి సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. సిబ్బంది చేయవలసిన జాతీయ కుష్టు నివారణ కార్యక్రమాన్ని వివరించిన ఆయన మాట్లాడుతూ ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు, స్వచ్ఛంద సంస్థలు ఇంటి ఇంటికి తిరిగి ప్రతి మనిషి శరీరంపై ఎలాంటి మచ్చలు ఉన్న, మొద్దు బారిన మచ్చలు ఉన్న, స్పర్శ లేకుండా ఉన్న, ఉన్నవారిని గుర్తించాలని అన్నారు. ఇప్పటివరకు ఇంటి ఇంటి సర్వే ద్వారా 80 వేల మందిని పరీక్షించగా అందులో 126 మందిని అనుమానితులుగా గుర్తించి వారిని వెంటనే వైద్యాధికారి వద్ద పరీక్షలు చేయించవలసి ఉందన్నారు. ఒకవేళ వారికి కుష్టి వ్యాధి ఉన్నట్లయితే వారికి ఎండిటి చికిత్స ద్వారా ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో చికిత్సలు అందించాలని తెలిపినారు .ఈ కుష్టి వ్యాధి సాధారణ వ్యాధులు లాగానే వస్తుందని ఏ దశలో ఉన్నా కూడా చికిత్స తీసుకున్నట్లయితే ఈ వ్యాధి పూర్తిగా నయమైతుందని తెలియజేశారు. స్వచ్ఛందసంస్థలు, గ్రామఅధికారులు వివిధ డిపార్‌మెంట్ల సమన్వయంతో ఈనెల 16 నుండి31 వరకు జిల్లాలో ప్రజలందరినీ స్క్రీనింగ్ చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారెడ్డి, ఫిజియోథెరపిస్ట్, స్థానిక వైద్యాధికారి, డీపీఎంవో అనుపమ, సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పలకరిస్తూ... సమస్యలు తెలుసుకుంటూ...

పత్తిపాకలో పర్యటించిన గండ్ర దంపతులు



నవతెలంగాణ-శాయంపేట

వ్యవసాయ పనులకు వెళ్తున్న రైతులను, మహిళలను గండ్ర దంపతులు ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామంలో నెలకొన్న, వ్యక్తిగత సమస్యలను తెలుసుకుంటూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కాలినడకన పర్యటించారు. అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో మన ఊరు మన రమణన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఇంట్లో వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే వెంకట్రమణారెడ్డి పల్లెనిద్ర చేశారు. మంగళవారం ఉదయమే గ్రామంలో పర్యటించి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మసీదును సందర్శించగా ముస్లిం సోదరులు ఖబరస్థాన్ కోసం రూ.5 లక్షలు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా, సానుకూలంగా స్పందించి తన నిధుల నుండి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శ్రీ భక్తాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే గండ్ర

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటుపాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పత్తిపాకలోని రు.1.50 కోట్లుతో నిర్మించిన అదనపు తరగతి గదులు, భోజనశాల, వంటగది, మరుగుదొడ్ల నిర్మాణాలను, సుందరీకరణ పనులను జడ్పీ చైర్పర్సన్ జ్యోతితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1050 గురుకుల పాఠశాలను ఏర్పాటుచేసి, పదవ తరగతి మాత్రమే కాకుండా, ఇంటర్, డిగ్రీ వరకు అప్‌గ్రేడ్ చేసి ఉచితవిద్యనందిస్తుందని అన్నారు. పాఠశాలలను దేవాలయంగా ప్రతిఒక్కరు భావించాలని, పాఠశాల ప్రాంగణంలో ప విత్రతను కాపాడుకోవాలని సూచించారు.

గతంలో ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది మంచి మంచి హోదాలలో ఉన్నారని గుర్తుచేశారు. సర్పంచ్ రాజిరెడ్డి గ్రామ అభివద్ధికి పాటుపడుతూ ముందుకు సాగడంతో, స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్నాడని, అతనికి అభినందనలు తెలియజేశారు ఇదే స్ఫూర్తితో మిగతా గ్రామాల సర్పంచులు కొనసాగాలని అన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమం, అభివద్ధి పేరుతో ముందుకు సాగుతున్నారని, రాబోయే ఎన్నికలలో మంచి చేసే వారికి ప్రజలు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరైన లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహసిల్దార్ సుభాషిని, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, ఎంఈఓ రమాదేవి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ మందాడి రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

ఈఆర్ఓ, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

జారీచేసిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి ఏమైనా అభ్యంత రాలు ఉన్నట్లయితే తెలపాలని వరంగల్‌తూర్పు ఈఆర్ఓ, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. మంగళవారం సాయంత్రం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్‌హాల్‌లో ముసాయిదా ఓటరు జాబి తా ప్రచురణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ రిజ్వాన్ భాషా, వరంగల్, ఖిలా వరంగల్ తహశీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్‌రావులతో కలసి చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మొత్తం 242084 జనరల్ ఓటర్లు, 14 ఎన్ఆర్ఐ ఓటర్లు, 86 సర్వీస్ ఓటర్ల ముసాయిదాను సిద్ధం చేసి ప్రచురించడం జరిగిందని, ముసాయిదాను పరిశీలించి ఓటరుగా ఇప్పటి వరకు గుర్తించబడని, తప్పొప్పుల సవరణ, లిస్టులో ఉన్నటు వంటి పేర్లపై ఆక్షేపనలు, అభ్యంత రాలను తెలపడానికి అగస్టు 21 నుండి సెప్టెంబర్ 19 వరకు గడువు ఇవ్వడం జరుగుతుందని, వచ్చిన ఆక్షేపణలను విచారణ చేసి సెప్టెంబర్ 28 నాటికి ఆక్షేపణలు, అభ్యంతరాలను పరిశీలన జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1న తుది ప్రచురణ కొరకు ఎలక్షన్ కమీషన్ అనుమతిని పొంది, అక్టోబర్ 4న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం జారీచేసిన ముసాయిదా ఓటరు జాబితాను చూసుకుని కొత్త ఓటరు నమోదు కొరకు ఫారం-6, తప్పొప్పుల సవరణకు ఫారం-8, ఓటర్ల జాబితాలోని పేర్లపై ఆక్షేపణలు, వలస పోయిన, చనిపోయిన వారి వివరాలు తెలపడానికి ఫారం-7ను వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు లతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు బైరి శ్యామ్, గన్నారపు రమేష్, పోతు కుమారస్వామి, దాసరి రాజేష్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, బైరి నాగరాజు,నాగపురి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు బీజేపీ,బీఆర్ఎస్ అన్యాయం

డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నిరుద్యోగ యువతకు కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అన్యాయం చేశాయని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ విమర్శించారు. మంగళవారం హనుమకొండ సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 25 నుంచి 27వరకు హసన్‌పర్తి శ్రీశుభమస్తుగార్డెన్‌లో నిర్వహిస్తున్నా మని వాటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశంలోని యువతకు ఉద్యోగాలు లేక చాలా ఇబ్బందులు పడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ప్రకటనలతో కాలయాపన చేస్తున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలలో ఏళ్ల తరబడి పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు యువతకు ఉపాధి కల్పించాలని సోయి ప్రభుత్వాలకు లేకుండా పోతుందని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడు యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి తర్వాత మోసం చేస్తున్నారని, బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తామని హామీఇచ్చిన ఇప్పటివరకు ఎందుకు నెరవేర్చలేకపో యారని అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ విధానాలపై యువతను పోరాటానికి సిద్ధం చేసేందుకే రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మవరపు సాంబమూర్తి, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవిలు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం






నవతెలంగాణ-మట్టెవాడ

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎంజీఎం జంక్షన్లో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్నివరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అన్నిజిల్లాల నుండి కలెక్టరేట్ ముట్టడి చేస్తున్న సందర్భంలో పోలీసులు అత్యుత్సాహంతో జులుం ప్రదర్శించి విద్యార్థుల పైన లాఠీ ఛార్జ్ చేసి తర్వాత విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు చేసిన విద్యారంగ సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాడుదామని అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటై పదేళ్లు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు సమస్యలను పరిష్కరించకపోగా సమస్యలను పరిష్కరించాలని అడిగినందుకు విద్యార్థులపై ఇష్టం వచ్చినట్లు పోలీస్ లు జులుం ప్రదర్శించడం సరైనది కాదన్నారు. తక్షణమే విద్యార్థి నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అదేవిధంగా బంగారు తెలంగాణ కావాలంటే, విజ్ఞాన తెలంగాణ కావాలని, విజ్ఞాన తెలంగాణతోనే బంగారు తెలంగాణ సాధ్యమని అన్నారు. పన్నెండు వందలమంది బలిదానాలతో తెలంగాణ సాధించుకుంటే ప్రస్తుతం విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని యిది రాష్ట్ర భవిష్యత్తుకు మంచిదికాదని తక్షణమే ప్రభుత్వం వ్యవహార శైలిని మార్చుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని , లేనియెడల పెద్దఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగేష్, లెనిన్, గణేష్, మహేష్, చక్రి ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకులపై అక్రమ అరెస్టులను ఎత్తేయాలి

నర్సంపేట : విద్యార్థి నాయకులపై అక్రమ అరెస్టులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ డిమాండ్ చేశారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అన్ని జిల్లాల నుండి కలెక్టరేట్ ముట్టడి చేస్తున్న సందర్భంలో పోలీసులు అత్యుత్సాహంతో జులుం ప్రదర్శించి విద్యార్థుల పైన లాఠీ ఛార్జ్ చేసి తర్వాత విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఎన్ని నిర్బంధాలు విధించిన విద్యారంగ సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాడుతామన్నారు. తెలంగాణ రాష్ట్ర పదేళ్లు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు సమస్యలను పరిష్కరించకపోగా సమస్యలను పరిష్కరించాలని అడిగినందుకు విద్యార్థులపై జూలు ప్రదర్శించడం దుర్మార్గమన్నారు. బంగారు తెలంగాణ కావాలంటే విజ్ఞాన తెలంగాణ కావాలన్నారు. విజ్ఞాన తెలంగాణతోనే బంగారు తెలంగాణ సాధ్యమని అన్నారు. ప్రభుత్వం వ్యవహార శైలిని మార్చుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు కొయ్యల మోహన్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభు కిరణ్,అఖిల్, సర్వేషం, సందీప్, జస్వంత్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ఫాతిమా నగర్ లోని క్రైస్తవ సంస్థలతోపాటు విద్యాసంస్థలు డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫాతిమా కేదిడ్రాల్ చర్చి ఆవరణలో ఉన్న విద్యాసంస్థలు, ఫాతిమాబిషప్ హౌస్, బాలవికాస, లోడి సంస్థ, ఆశ్రమాల నుండి వెళ్లే డ్రైనేజీ నీరు 1952 నుండి నిట్ ఆవరణలోని డ్రైనేజీ గుండా వెళ్తుండగా ప్రస్తుతం అట్టి డ్రైనేజీ నుండి నీరు వెళ్లకుండా నిట్ యాజమాన్యం మూసివేయడంతో ఫాతిమా నగర్ పరిధిలోని కార్యాలయాలలో నీరు నిలిచి పోవడంతో ఇబ్బంది గా మారింది. ఈ సందర్భంగా వరంగల్ డయాసిసన్ సొసైటీ సెక్రటరీ కే.జోసెఫ్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నిట్ ఆవరణలోని డ్రైనేజీ గుండ ఫాతిమా నగర్ పరిధిలోని క్రిస్టియన్ కార్యాలయాలు, బాలవికాస, లోడి సంస్థలతోపాటు పలు పాఠశాలలో డ్రైనేజీ నీరు సులువుగా వెళ్ళిపోయేదని, ప్రస్తుతం అట్టి డ్రైనేజీని మూసి వేయడంతో తమకు తీవ్ర ఇబ్బందిగా మారింది అన్నారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని గతంలో ఎమ్మెల్యే, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్లకు వినతి పత్రం అందించినప్పటికీ సమస్య పరిష్కారం జరగలేదన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో ఖాళీగా ఉన్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి కోర్సులలో మిగిలిన సీట్ల ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుభాషిని దేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో నేరుగా కళాశాలకు హాజరై ఈ నెల 31 లోగా కళాశాలలో చేరాలన్నారు. గడువులోపు అర్హులైన బాలికలు స్వయంగా కళాశాలకు వచ్చి అడ్మిషన్ తీసుకోవచ్చని ప్రిన్సిపాల్ సుభాషిని దేవి తెలిపారు.

ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి : ఐఎఫ్‌టీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆర్ఎస్ఎస్, బీజేపీ కేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 29న నిర్వహించే ఛలో హైదరాబాదు జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్, హలవత్ లింగయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం మహబూబాబాద్‌లో బట్టు అంజయ్య భవన్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం,అమ్మకానికి పెట్టడంను వ్యతిరేకిస్తూ,కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, క్యాజ్వేల్,స్కీమ్ వర్కర్‌లను పర్మనెంట్ చేయాలని,నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ జిల్లా నాయకులు తెలబోయిన లక్ష్మయ్య, తెలబోయిన కృష్ణ, సురేష్, రామ్మూర్తి, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఇంటిలో రెండు టికెట్లు ఆశించడం తెలివి తక్కువ తనం : గంగం సతీష్ రెడ్డి



నవతెలంగాణ-ఐచ్చన్నపేట

ఒక్క ఇంటిలో రెండు టికెట్లు ఆశించడం ఒక మైనంపల్లికే అవివేకానికి నిదర్శనం అని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రకటించిన 115 మందిలో మైనంపల్లి హనుమంతరావు పేరు కూడా ఉందని అయినా కూడా తనతోపాటు తన కొడుకుకు టికెట్ ఆశించడం ఎంతవరకు సమంజసమని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రభుత్వ పథకాలను పేదలకు అందిస్తున్న హరీష్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హనుమంతరావు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, పిఏసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఓటర్లను ప్రత్యక్షంగా పరిశీలించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

దివ్యాంగుల ఓటర్లను ఎన్నికల అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాలని కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్నికలకు ముందస్తు చర్యలలో భాగంగా అధికారులను సిబ్బందిని సంసిద్ధం చేసేందుకు ఈఆర్ఓ(ఆర్డీఓ)లతోనూ, ఏఈఆర్వో(తాసిల్దార్)లతోనూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులలో నడవలేని వారు పోలింగ్ కేంద్రాలకు రాలేనివారు ఉంటారని వారికి పోస్టల్ బ్యాలెట్ అందజేసేందుకు సమగ్ర నివేదిక అందించాలన్నారు. ఖాళీగా ఉన్న బిఎల్ఓ స్థానాలలో జూనియర్ పంచాయతీ అధికారులను తీసుకోవాలన్నారు. పెన్షన్ అధికారులు ఎంపీడీవోలతో కలిసి 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క దివ్యాంగ ఓటర్‌ను గుర్తించి నమోదు చేయాలని, ఓటు హక్కు వినియోగించు కునేందుకు కావలసిన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జెడ్పీ సీఈవో రమాదేవి, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు నరసింహారావు, పశుసంవర్ధక శాఖఅధికారి సుధాకర్, తహసిల్దార్లు, ఎలక్షన్ విభాగం అధికారులు శ్యామ్, రంజిత్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రజాస్వామ్యంలో ఓటు కీలకపాత్ర పోషిస్తుందని మహబూబాబాద్ జిల్లా జెడ్పిఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తొర్రూర్ ఉప తహశీల్దార్ టి.శ్రీలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఓటు హక్కును ఎక్కువసార్లు వినియోగించుకున్న వయోవృద్ధులను, నూతన ఓటర్లను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగం పట్ల నమ్మకం ఉండి రాజ్యాంగం పట్ల విలువలతో కూడిన గౌరవం ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి ఎండి గౌస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి గౌస్, దుబ్బంతండా సర్పంచ్ విజయ్‌కుమార్,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు ఇట్టే సోమారెడ్డి, మండల రెవెన్యూ సిబ్బంది, బూతు లెవెల్ అధికారులు ,సీనియర్ సిటిజెన్లు, ఎలక్షన్స్ కంప్యూటర్ ఆపరేటర్ మల్లారెడ్డి, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు సిరికొండ విక్రమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఓవర్సీస్ దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తము సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్ స్టడీస్ కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో చదువుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 1 జనవరి 2023 నుండి 31 జూలై 2023 కాలంలో (స్ప్రింగ్ సీజన్) అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు డబ్లుడబ్లుడబ్లు.తెలంగాణఈపాస్.సీజీజీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవలెను. ఆన్‌లైన్ నందు సమర్పించిన దరఖాస్తు, జతపత్రాలు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, మహబూబాబాద్ కార్యాలయంలో సమర్పించవలెనని విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ.5 లక్షల లోపు ఉండవలెనని జిల్లా మైనారిటీ అధికారి బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పథకము క్రింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్, ఆర్థిక సహాయము క్రింద రూ. 20,00,000/- (ఇరవై లక్షలు) రెండు విడుతలలో చెల్లించబడునని, ఒక విమాన ప్రయాణ చార్జీలు రూ.60,000/-(అరవైవేలు)మించకుండా చెల్లించబడునని పేర్కొన్నారు. దరఖాస్తులు ఆన్ లైన్ నందు తేది:22-08-2023 నుండి 21-09-2023 సా.5.00 వరకు నమోదు చేసుకోవలెనని, వివరాలకు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయం, బిడిఓసి బిల్డింగ్.ఫస్ట్ ఫ్లోర్ ఎఫ్.17 నందు లేదా 9177996098 ఫోన్ నంబర్‌లో సంప్రదించగలరు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అరిపిరాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. మంత్రి ఎర్రబెల్లి నేతృత్వంలో తమ గ్రామ అభివృద్ధికి తాము పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన రీతిలో సముచిత గౌరవ మర్యాదలు ఉంటాయని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో అరిపిరాల గ్రామానికి చెందిన గద్దల కాలనీకి చెందిన గద్దల వీర స్వాములు, పరశురాముడు, గోపయ్య రమేష్ పరశురాముడు, నరసయ్య, ప్రదీప్ కుమార్, దిలీప్ కుమార్, రామ్మూర్తి, మధుకర్, సుధాకర్, మధు, అర్జున్, కుమార్, బైరిపాక యాకయ్య, గద్దల నరేష్, దంతాలపల్లి మల్లయ్య, అశోకు, మంగళపల్లి శ్రీనివాసు, గద్దల మహేందర్, గద్దల భవాని, దాసరి సంజీవ, గద్దల యాకయ్య, మంగళపల్లి రామచంద్ర కుమారు, ప్రవీణ్, కృష్ణ, గద్దల ప్రవీణ్, రామస్వామి, మురళి, గద్దల అబ్బయ్య తదితరులు దాదాపు 35 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అరిపిరాల గ్రామ సర్పంచి రావుల మమతా జగదీష్ రెడ్డి, ఉప సర్పంచ్ సిహెచ్ రాజు, రావుల సురేష్ చందర్ రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండ వెంకన్న, ప్రధాన కార్యదర్శి బుర్రి మురళి, తోట మురళి, స్కూల్ చైర్మన్ కొండ ఉప్పన్న, సీనియర్ నాయకులు తలారి అశోక్, మంగళపల్లి రామ్మూర్తి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమలం పార్టీలోకి జెడ్పీటీసీ భూక్య సంగీత



నవతెలంగాణ-నరసింహులపేట

కమలం పార్టీ ఆధ్వర్యంలో దంతాలపల్లి మండలంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నరసింహులపేట జెడ్పీటీసీ భూక్య సంగీత ప్రత్యక్ష్య మవడం హాట్ టాపిక్‌గా మారింది. గత కొంతకాలంగా ఆమె బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాల పట్ల తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. టీఆర్ఎస్‌కు రాజీనామా చెయ్యకుండా ఇన్నాళ్లు ఏ పార్టీలో చేరలేదు. కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరిగింది. కానీ ఆమె బీజేపీలో చేరడం అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే క్రమంలో కమలం పార్టీలోకి 27న ఖమ్మంలో నిర్వహించే సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో పార్టీలోకి చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఖమ్మం సభలో జరగబోయే కార్యక్రమానికి సుమారు 500 కార్యకర్తలతో చేరుతున్నట్లు ఆమె తెలిపారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



నవతెలంగాణ-జనగామ

కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఎమ్మెల్సీ కవితను మంగళవారం హైదరాబాదులోని ఎమ్మెల్సీ నివాసంలో కలిశారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సతీమణి పద్మలతారెడ్డి స్వయంగా దించిన చిత్రపటాలను ఎమ్మెల్సీ కవితకు అందజేశారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితో పాటు సతీమణి పద్మలతారెడ్డి కుమారుడు ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



నవతెలంగాణ మహబూబాబాద్

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ప్రదర్శన చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్, జిల్లా నాయకులు గొడిశాల మనోజ్ మాట్లాడుతూ. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజ్ రియంబర్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని, హాస్టల్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్ ఛార్జీలు, మెస్ చార్జీలు పెంచాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్రమ మార్గాల ద్వారా ఆదాయాన్ని సమకూర్చడంలో ఉన్న చిత్తశుద్ధి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌ల విడుదల పైన లేకపోవడం సిగ్గుచేటన్నారు. బేషరతుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను విడుదల చేయకుంటే, దశలవారీగా అధికార పార్టీ నాయకుల ఇండ్లు, క్యాంపు కార్యాలయాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, రాంబాబు, కృష్ణ, వంశీ,మురళి వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను గాలికి వదిలేసిన పాలకులు : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలో, రాష్ట్రంలో పాలకులు విద్యారంగాన్ని గాలికి వదిలేశారని, నిధులు నియామకాలు లేక విద్యారంగం ఆగం అవుతున్నదని, సమరశీల పోరాటాల ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్ఏ స్టాలిన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో ఎఐఎస్ఎఫ్ మహబూబాబాద్ జిల్లా జనరల్ బాడీ అట్టహాసంగా జరిగింది. ఈజనరల్ బాడీ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జెండాను విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పెరుగు కుమార్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ అధ్యక్షతన జరుగగా ఎన్ఎ స్టాలిన్ మాట్లాడుతూ సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేక సమస్యలను గాలికి వదిలేసి నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని, నియామకాలు, నేటి పాలకులు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఉద్యమాలు చేయాలన్నారు. 2014 రాష్ట్ర విభజన చట్టంలో పొందపర్చిన బయ్యారం ఉక్కు పరిశ్రమ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత రాహిత్యమే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరగడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే విద్యారంగాన్ని విస్మరించాయని వారన్నారు. దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరిపడా బడ్జెట్ లేక అధ్యాపకులు లేక సంక్షోభానికి గురవుతున్నాయని వారు ఆవేదన చెందారు. కొఠారి కమిషన్ సిఫారసు ప్రకారం కేంద్ర జిడిపిలో 6%, కేంద్ర బడ్జెట్లో 10%, రాష్ట్ర బడ్జెట్లో 30% కేటాయించాలని కేంద్ర బడ్జెట్‌లో 2.64%శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 6.29%శాతం మాత్రమేనని, విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకే బడ్జెట్లో నిధులు తగ్గింపన్నారు. అదేవిధంగా విశిష్ట అతిథి ఎఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలు విఫలమయ్యయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, రాష్ట్ర నాయకులు బందు మహేందర్, జిల్లా ఆఫీస్ బెరర్స్ మేక వెంకటేశ్, చిలువేరు వికాస్, లకావతి సతీష్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

చాకలి ఐలమ్మ పోరాట పౌరుషాన్ని చాటాలి - 28 నుండి ఇంటింటి ప్రచారం - ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

పోరాటాల పురిటి గడ్డ పాలకుర్తి నియోజకవర్గంలో కార్యకర్తల అండదండలతో కాంగ్రెస్ జెండాను ఎగిరేయాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి గుడివాడ చౌరస్తా, రాజీవ్ చౌరస్తాల నుండి రెడ్డి ఫంక్షన్ హాల్ వరకు ఝాన్సీ రెడ్డితో కలిసి కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఝాన్సీ రెడ్డి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిపిసిసి మెంబర్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణతో కలిసి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటానన్నారు. తెలంగాణ రైతంగ సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పాలకుర్తి మట్టి పౌరుషాన్ని చాటాలని పిలుపు నిచ్చారు. గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి పునాది అని అన్నారు. కార్యకర్తల అండదండలతో పాలకుర్తి నియోజకవర్గంలో విజయం కాంగ్రెస్ పార్టీ దేనిని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో పటిష్టం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోతున్న ఎన్నికల డిక్లరేషన్ను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ఈనెల 28 నుండి గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని చేపడతామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో అరాచక పాలన సాగుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కేవలం బీఆర్ఎస్ నాయకులకు, సలాం కొట్టే వారికి, భజన పరులకు మాత్రమే చెందుతున్నాయని అర్హులైన ఏ ఒక్కరికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీతో పాటు విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, జిల్లా ఉపాధ్యక్షుడు అనుముల మల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, బైరు భార్గవ్, చిలువేరు పెంటయ్య, కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు బండిపెల్లి మనమ్మ, గాదపాక భాస్కర్, మాదాసు హరీష్, లావుడియా భాస్కర్, సర్పంచులు బక్క పుల్లయ్య, జలగం నాగభూషణం, శ్రీనివాస్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క



నవతెలంగాణ-కొత్తగూడ

పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాఎమ్మెల్యే సీతక్క పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో ఉన్న విధంగా సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని దానిపై ఎటువంటి అనుమానం అవసరం లేదన్నారు.ఏజెన్సీ మండలాలకు రోడ్ల సమస్యలు పరిష్కరించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కంటి తుడుపు చర్యలుగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారే తప్ప ప్రజలకు మేలు జరిగే విధంగా అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పథకాలను ప్రజలందరికీ చేరేలా కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లు రమేష్, నోముల ప్రశాంత్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు కార్యకర్తలకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, జెడ్పిటిసి పులుసం పుష్పలత, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య,గంగారం ఎంఎపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, గార్ల మండలం సీతంపేట ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి, గంగారం మండల పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మండల నాయకులు రాజం సారంగం,గుమ్మడి సమ్మయ్య, కంగాల నాగేశ్వరరావులతో పాటు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాలమిత్రులను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలని వినతి

23 సంవత్సరాలుగా సేవలందిస్తున్న గోపాల మిత్రులను శాశ్వత ప్రాతిపదికన పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలని తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర యూనియన్ నాయకులు చీనూరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్నికోరారు. గోపాల మిత్రులను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే సీతక్కకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాల మిత్రులను కరుణించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

ఉద్యమకారులను విస్మరిస్తే పుట్టగతులుండవు

తెలంగాణ ప్రగతి సమితి రాష్ట్ర అధ్యక్షులు చింత స్వామి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఉద్యమాల పురిటి గడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రా పార్టీ పెత్తనాలు చలాయిస్తే చూస్తూ ఊరుకోబోమని, స్వరాష్ట్ర ఉద్యమకారులను విస్మరిస్తే పుట్టగతులుండవని తెలంగాణ ప్రగతి సమితి రాష్ట్ర అధ్యక్షులు చింత స్వామి అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార లక్ష్యంగా సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమకారులతా ఏకమై రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. గతాన్ని విస్మరించే వాడు భవిష్యత్‌లో మనగలడని హెచ్చరించారు. ఆంధ్రా వాళ్ళకి ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఆంధ్ర పార్టీ పెత్తనాలు ఇంకెంతకాలమని, రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఆంధ్రా వాళ్ళకి టిక్కెట్లు ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ల ప్రక్రియలో 20మంది కూడా తెలంగాణ ఉద్యమ కారులు లేరని, స్వరాష్ట్ర ఉద్యమాన్ని అణచి వేసిన వారే ఎక్కువగా ఉన్నారని, తద్వారా ప్రగతి పథంలో ఎలా నడుస్తుందో తెలిపాలని ప్రశ్నించారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా మండలంలోని తాటికొండ గ్రామం సర్దార్ సర్వాయి పాపన్న ఖిల్లా వేదికగా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో ఉండి పోరాడిన ఉద్యమకారులకు, స్వతంత్ర సమరయోధులకు సన్మాన సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈసభకు పార్టీలకతీతంగా కవులు, రచయితలు, మేధావులు, కళాకారులు, సబ్బండ వర్గాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుర్రం యాదగిరి, గట్టు బంగ్లా శ్రీనివాస్, పార్శి రంగన్న, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతి కుమార్, శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఐక్యతతోనే బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం

పీఏసీఎస్ చైర్మన్ హరి ప్రసాద్, బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్

నవతెలంగాణ-తొర్రూరు

ఐక్యతతోనే బ్రాహ్మణుల సమస్యలు పరిష్కారమవుతాయని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ (బోప్పా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్‌లు అన్నారు. డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో పాలకుర్తి నియోజకవర్గ బ్రాహ్మణ ప్రతినిధుల సమావేశం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షునిగా కొల్లా వజ్జుల రమేష్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా ఏడునూతల ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా ఓలేటి వెంకటాచార్యులు ఎన్నికయ్యారు. పీఏసీఎస్ చైర్మన్ హరి ప్రసాద్, బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్, బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మలు నూతన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్, సుధాకర్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల జనాభా కలిగిన బ్రాహ్మణ సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయించి గౌరవం కల్పించాలన్నారు. బ్రాహ్మణ పక్షపాతి సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ తరపున 10 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని కోరారు. కరీంనగర్, హైదరాబాద్, ఆదిలాబాద్, మెదక్, వరంగల్‌లో బ్రాహ్మణులకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. బ్రాహ్మణులకు వేతనాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని తెలిపారు. బ్రాహ్మణ పరిషత్‌కు రూ. 100 కోట్లు కేటాయించి బ్రాహ్మణుల ఆత్మగౌరవం పెంచారని, హిందూ ధర్మాన్ని రక్షించడానికే 9 ఎకరాలలో రూ.12 కోట్లతో బ్రాహ్మణ సదన్‌ను నిర్మించడం శుభపరిణామన్నారు. తొర్రూరు, పాలకుర్తి మండలాల్లో బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, తొర్రూరులో వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణం, వేద పాఠశాల కొరకు ప్రభుత్వం భూమి కేటాయించాలని, తొర్రూరు పట్టణంలో బ్రాహ్మణ భవన్ ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు తమ్మెర విశ్వేశ్వర రావు, వీరభద్రరావు, గంగు శ్రావణ్ శర్మ, రఘు శర్మ, ఓలేటి వెంకటాచార్యులు, సంపత్ కుమార్ ఆచార్యులు, ఓలేటి లక్ష్మణాచార్యులు, కొల్లావజ్జుల రమేష్, అలహరి శ్యామ్, ఉప్పుల సురేష్‌బాబు, విజయ్ కుమార్, రాంబాబు, నరసింహమూర్తి, సుధీర్, పండిత్ కెవి సింగ్, రాము, పోలంపల్లి రమణ శర్మ, అన్నావజ్జుల ప్రసాద్ శర్మ, చక్రవర్తుల వరదరాజు, రాజేష్ గుగ్గిళ్ళ శ్రీరామ్ శర్మ, రాజేష్ శర్మ, పవన్ శర్మ పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా సీఎం కేసీఆర్

మైనార్టీలకు చెక్కులను పంపిణీ చేసిన మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పాలకుర్తి

మైనార్టీల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తూ మైనార్టీలకు అండగా ఉన్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి అర్హులైన మైనారిటీలకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలతోపాటు, మైనార్టీలను అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. మైనార్టీలు కేసీఆర్‌కు అండగా ఉండాలని మంత్రి ఎర్రబెల్లి కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ధనసరి రమేష్



నవతెలంగాణ-గూడూరు

ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం టీఎస్ యుటిఎఫ్ అండగా ఉంటుందని మహబూబాబాద్ టిఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధనసరి రమేష్ అన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం టిఎస్ యూటీఎఫ్ ఎన్నో ఉద్యమాలు చేపట్టిందని, తద్వారా సమస్యలు పరిష్కారమయ్యాయని పేరుకపోయిన ఉపాధ్యాయ సమస్యలు తక్షణమే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్సి, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తేజావత్ రవీందర్, కార్యదర్శి సదరం దేవేందర్, దబ్బగట్ల రమేష్ పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి



నవతెలంగాణ-జనగామ

రెండవ సమస్యలను పరిష్కరింపజేసి ప్రభుత్వం వారి సమ్మెను విరమింపజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా స్థానిక కలెక్టరేట్ ఎదుటరెండవ ఏఎన్ఎంలు చేస్తున్న దీక్షలకు రాజారెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 17 రోజులుగా రెండవ ఏఎన్ఎంలు, తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ తమన్న రెగ్యులరైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, నిరాహారదీక్షలు చేస్తున్నారన్నారు. అయినప్పటికిని ప్రభుత్వం పట్టించు కోవడకపోవడం విడ్డూరమన్నారు.కరోనా సమయంలో తమ ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలను కాపాడిన, ఘన చరిత్ర రెండవ ఏఎస్ఎంలకు ఉందన్నారు. వారు కోరుతున్న కోరిక పూర్తిగా న్యాయసమతమైనదే కాకుండా సుప్రీంకోర్టు కూడా నిబంధనలు పాటించి ఉద్యోగాలు పొందిన, చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరూ క్రమబద్ధీకరణకు అర్హులే అని స్పష్టం చేసిందన్నారు.వీరికి సిఐటియు అండగా ఉంటుందన్నారు. సమస్య పరిష్కరించే అంతవరకు ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు ఎల్.వనజ, కవిత, డి.సునీత, జి.రేఖ, బి.వనజ, సునీత తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న వారందరికీ...

గృహలక్ష్మి వర్తింప చేయాలి : శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల

గత పది సంవత్సరాల నుండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూసిన ఇల్లు లేని లబ్ధిదారులు వేల సంఖ్యలో ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నారని దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధి దారుడికి ఏలాంటి ఆంక్షలు లేకుండా గృహలక్ష్మి కింద ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మంగ పతి రావు భవనంలో విపి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం కేవలం మూడు రోజులు మాత్రమే దరఖాస్తుల స్వీకరణకు గడువు పెట్టడంతో కొంతమంది సరైన ధ్రువపత్రాలు తీసుకోలేక దరఖాస్తు చేసుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ఏండ్ల క్రితం కొనుగోలు చేసిన వాటికి, వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాలకు దస్తావేజులు అడిగితే వారు ఎక్కడ నుండి తెస్తారని ప్రశ్నించారు.గృహలక్ష్మి పథకానికి నిబంధనలు సడలించి ఇండ్ల స్థలం లేని వారికి ఇండ్ల స్థలంతో పాటు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక రేషన్ కార్డులు జారీ చేయలేదని తక్షణమే నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దళితబంధు పథకాన్ని పార్టీలకతీతంగా అర్హులైన దళితులు అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా, మండల నాయకులు బి.హరి,యం.గిరిప్రసాద్, కె.ఈశ్వర్ లింగం,ఐ.గోవింద్, యం.నాగమణి, టి.రామా, బి.ఉపేందర్ రెడ్డి, మౌలానా, బి.లోకేశ్వరావు, సత్యం, బాబు, శ్రీను, కె.రామకృష్ణ, ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు పాల్గొన్నారు.

మైనంపల్లి దిష్టిబొమ్మ దగ్ధం

హరీశ్‌రావు పై విమర్శలు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-సర్మెట్ట

తెలంగాణ రాష్ట్ర ప్రజలు తన కుటుంబీకులని నిరంతరం ప్రజల గురించి ఆలోచించే రాష్ట్ర మంత్రి హరీశ్ రావుపై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విమర్శలు చేయడం సరికాదని ఎంపీపీ గోవర్ధన్, జెడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శివరాజ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ మండిపడ్డారు. మంత్రి హరీష్ రావుపై మైనంపల్లి హనుమంతరావు చేసిన విమర్శలకు నిరసనగా మంగళ వారం మైనంపల్లి దిష్టిబొమ్మను వారు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వంత పార్టీలో ఉంటూ విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. మెదక్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మైనంపల్లి ఏం అభివృద్ధి చేశాడని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసే నైజం ఆయనదని, ప్రజలు నిన్ను రాజకీయంగా బొంద పెడతారన్నారు. మంత్రి హరీశ్ రావుకు రాజకీయంగా ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే విమర్శలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఇక ముందు ఇలాంటి విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శంకర్ నాయక్ కిరణ్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ సర్మెట్ట కోఆర్డినేటర్ సుధాకర్, సర్పంచ్‌లు అనితా, మంగళియ నీలాలాలు, పావని జయరాం, శ్రీను నాయక్, మచ్చుపహాడ్ ఉప సర్పంచ్ కొంపెల్లి రాజు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



జూడో పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ జూడో ఛాంపియన్షిప్ -2023 ఆగస్టు 19, 20 తేదీలలో కరీంనగర్ లో నిర్వహించగ, పోటీలలో కాజీపేట మండలం మడికొండ నందుగల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల సిఓఈ పాఠశాల, కళాశాలజూడోక్యాంపు విద్యార్థులు పాల్గొని 4 బంగారు పతకాలను కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను వరంగల్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి విద్యారాణి, హనుమకొండ జిల్లా సమన్వయ అధికారి ఉమామహేశ్వరి మంగళ వారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూడో పోటీలలో కళాశాలకు చెందిన కే దీపిక, కే అనుష, స్పంద న, నక్షత్రలు బంగారు పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 1 వరకు న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి జూడో ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిడి పద్మ, పిఈటి సరిత, స్పోర్ట్స్ ఆఫీసర్ రామ్ లక్ష్మణ్, అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్న ట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యములో, మైనారిటీ సంక్షేమ శాఖ, హనుమకొండ జిల్లా నుండి అర్హులైన 100 మంది మైనారిటీ అభ్యర్థులు ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు,జైనులు ,పారసియులు నుండి గ్రూప్ -2 సర్వీసెస్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఈ నెల 28 వరకు ఆహ్వానించబడుచున్నవి అని ఆయన అన్నారు.ఇట్టి ఉచిత శిక్షణ 45 రోజులు అనుభవజ్ఞులైన ఫాకల్టీ ద్వార అందించబడును. మరిన్ని వివరములకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయము, హనుమకొండ జిల్లా, ఐడివోసి కాంప్లెక్స్, సుబేదారి, హనుమకొండ నందు సంప్రదిం చగలని, 73309 90322 నంబరులను కార్యాలయ వేళలో సంప్రదించవలసినదిగా కోరారు.

కేంద్ర పథకాలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్

బీజేపీ తూర్పు పరిశీలకుడు, ఎమ్మెల్యే సంజీవ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు పరచకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని, బిజెపి వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిశీలకుడు, బరేలి (యూపీ) ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ అన్నారు. బీజేపీ వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 18,19,20,21వ డివిజన్ల సమావేశం మంగళవారం ఓసిటీ లో నిర్వహించగాసంజీవ్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్న విషయాన్ని బిజెపి శ్రేణులు ప్రజలకు వివరించి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తే ఎలా అభివద్ధి చెందుతుందో వివరించాలన్నారు. సంస్థాగత పాఠశాల పట్ల బూత్‌స్థాయిలో ఎలా బలపడాలో, యూపీలో 1/3 మెజారిటీ ఎలాసాధించారో తెలుపుతూ తెలంగాణలో గెలవడానికి బిజెపికి సానుకూల వాతావరణం ఉందనిదానిని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, సీనియర్ నాయకులు అచ్చ విద్యాసాగర్, గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్‌గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, నాయకులు కిరణ్, వెంకటేష్, రఘునారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వాన్ని గద్దెదించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న అవినీతి అరాచక ప్రభుత్వాన్ని గద్దెదించడం కొరకు ప్రతిఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, కెసిఆర్ మళ్లీ అవినీతి, అక్రమాలు చేసిన వారికే టిక్కెట్లు కేటాయించారు అని తమిళనాడు రాష్ట్ర మోదక్కురిచి ఎమ్మెల్యే డాక్టర్ సికే.సరస్వతి ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తున్న మోదక్కురిచి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ సికే.సరస్వతి కాపువాడలోని శ్రీమాతా గార్డెన్స్‌లో 7,8,9,10,11 డివిజన్ల నాయకుల, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, రావుల కిషన్, కందకట్ల సత్యనారాయణ, కార్పొరేటర్ బైరి లక్ష్మీ, బేరి శ్రవణ్, యువమోర్చ జిల్లా అధ్యక్షులు తీగల భరత్‌గౌడ్, సుంకరి శ్రీరాం రెడ్డి, తులసి, కవిత, కళ్యాణ్, నవీన్, ఎల్లారెడ్డి, ప్రితిష్, ఆ యొక్క డివిజన్ల శక్తికేంద్ర ఇంఛార్జిలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

రెండవ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత తక్షణమే కల్పించాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో మండలంలోని ఏఎన్ఎంలు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తన్వీర్‌కు పలు డిమాండ్లతో వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కే.సరిత, ఎం.రజిత, ఎం.నాగలక్ష్మి, బి.యాకలక్ష్మి, పి.సరోజన, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

బల్దియా కమిషనర్‌ను కలిసిన ట్రాఫిక్ ఏసీపీ

నవతెలంగాణ-వరంగల్

ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం.భోజరాజు మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ను కలిసిన వారిలో ట్రాఫిక్ సీఐ వెంకన్న,ఎస్. ఐ.రణధీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మండలంలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో మంగళవారం పిఆర్‌టియు మండల అధ్యక్షుడు భూక్యా రాములు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మోడల్ స్కూల్, యుపిఎస్ దౌలత్‌నగర్, జెడ్పీ ఎస్ ఎస్ చింత నెక్కొండ, ఎనుగల్ పాఠశాలల ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం చేస్తోందని, ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రమోషన్ల,బదిలీలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు పుగ్గె రమేశ్,ఎన్వి రాజు, అశోక్‌రావు, నర్సింగరావు, డా. కుమారస్వామి, పాక కుమారస్వామి, వి.నరసింహస్వామి, నాగేశ్వరరావు, లక్ష్మణ్, పరీద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ తాపీ మేస్త్రి మృతి

నవతెలంగాణ-శాయంపేట



గోరి కట్టడానికి తాపీ మేస్త్రి గద్దల రమేష్ (50) మరో ఇద్దరిని పనికి తీసుకువెళ్లగా అందులో ఒకరు వడ్డేపల్లి రాజేందర్ మద్యం సేవించి పనిచేయక పోయినా, మేస్త్రి 500 చెల్లించగా ఇవే డబ్బులు ఇస్తావా అంటూ మద్యం మత్తులో చంపాలనే ఉద్దేశంతో తాపీ మేస్త్రి రమేష్‌పై దాడి చేసి గాయపరిచాడు. గాయ పడిన రమేష్‌ను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ములుగు ఆసుపత్రి, అక్కడి నుండి వరంగల్ ఎంజీఎం తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం మరణిం చినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని నేరేడుపల్లె గ్రామానికి చెందిన గద్దల రమేష్ తాపీ మేస్త్రి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ప్రగతిసింగారం గ్రామంలో ఈనెల 16న గోరి కట్టడానికి మేస్త్రి రమేష్ మరో ఇద్దరు వ్యక్తులు వడ్డేపల్లి రాజేందర్, మణికొండ శంకర్‌లను పనికి తీసుకెళ్లాడు. గోరి పని కొంత మాత్రమే ఉండడంతో వడ్డేపల్లి రాజేందర్ మద్యం సేవించి పనిచేయక పోయినప్పటికీ, అదే రోజు సాయంత్రం మేస్త్రి రమేష్ ఇద్దరికీ చెరో రూ.500 చొప్పున చెల్లించినట్లు తెలిపారు. దీంతో ఆగ్రహించిన రాజేందర్ మేస్త్రి రమేష్ పై దుర్భశలాడుతూ చంపాలని ఉద్దేశంతో ఇష్టం వచ్చినట్లుగా కొట్టి గాయపరిచాడు. స్థానికులు గమనించి రమేష్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, రమేష్ ను ఇంటికి తీసుకువెళ్లి మరుసటి రోజు చికిత్స నిమిత్తం ములుగు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సలహా మేరకు వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్సపొందుతూ రమేష్ మంగళవారం మరణించాడు. మతుడి కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు వడ్డేపల్లి రాజేందర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఈ ఘటనపై పరకాల రూరల్ సిఐ మల్లేష్ సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తాపీ మేస్త్రి రమేష్ మరణంతో నేరేడుపల్లెలో విషాద ఛాయలు అలముకున్నాయి.

ఉచిత కుట్టుశిక్షణ పూర్తి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ముస్త్యాలపల్లి, చౌటుపర్తి గ్రామాలకు చెందిన మహిళలకు చౌటుపర్తి కేంద్రంగా కెఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు భోజన వసతి కలిపించి ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ నేర్పించారు. మంగళవారం కుట్టు మిషన్ శిక్షణ ముగింపు సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ప్రోత్సహించి మంచి అవకాశాన్ని కలిపించినందుకు గాను శిక్షణ తీసుకున్న మహిళలు ముస్త్యాలపల్లి సర్పంచ్ బొట్ల సంధ్యరవి, చౌటుపర్తి సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి, కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ఇంచార్జి రామంచ రాజు లను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ శిక్షణ నిర్వాహకులు మానస, శ్రీదేవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రికార్డుల పరిశీలన



నవతెలంగాణ-ఆత్మకూర్

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్దీకరణ కొరకు రికార్డుల ను జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ మంగళవారం పరిశీలించారు. లింగమడుగుపల్లి, అగ్రంపహాడ్,కామారం,నీరుకుళ్ల, పెంచికలపెట, కొత్తగట్టు,మల్కాపేట గ్రామాల్లో కార్యదర్శులు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. పన్నుల వసూలు శాతం, నాటిన మొక్కలు,చెత్త సేకరణ , కరెంట్ బిల్లుల చెల్లింపు,సేంద్రియ ఎరువు తయారీ,జనన, మరణాల వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలన

ఆత్మకూర్ మండల్ పరిషత్ కార్యాలయంలో గహ లక్ష్మి దరఖాస్తు ల ఆన్లైన్ ప్రక్రియ ను జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ మంగళవారం పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఒక్క దరఖాస్తుదారుని వివరాలు నమోదయల చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి శ్రీనివాస్ కుమార్,డిఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి,సీఐ డి.రవి రాజు,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ సంగీత,ఎఫ్ఆర్ఓ బిక్షపతి,ఎంపీఓ చేతన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను నోటిఫికేషన్ లేకుండా పర్మినెంట్ చేయాలి

బీఎస్‌పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్

నవతెలంగాణ-మట్టెవాడ

గత 8రోజులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంల కు బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్ ఆధ్వర్యంలో బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. మంగళవారం డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నాలో ఉన్న కాంట్రాక్టు ఏఎన్ఎం లతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, ఈసీఎఎన్ఎంలు, అర్బన్ హెల్త్‌సెంటర్స్ ఏఎన్ఎంలు, వైద్యవిధానపరిషత్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్డి ఏఎన్ఎంలు, ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తేది ఆగస్టు 15న తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 8వ రోజులుగా సమ్మె చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వంతో రెండుసార్లు చర్చలు జరిగిన యధావిధిగా రెగ్యులర్ గురించి మాట్లాడటం లేదనీ, తెలంగాణ రాష్ట్రంలోని 6వేల మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు పర్మినెంట్ చేసే వరకు బహుజన్ సమాజ్ పార్టీ వారికి అండగా ఉంటుందని, అవసరమైతే అసెంబ్లీని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.

రాష్ట్ర నాయకులు బోట్ల కార్తీక్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఐదేళ్ళ కాంట్రాక్టు బేస్‌లో పనిచేసిన ప్రతి ఒక్క వ్యక్తి కూడా పర్మనెంట్ చేయాలని చట్టాలు తెలియజేస్తూన్నాయని అన్నారు. డబ్ల్యూహెచ్ఓ ప్రకారం ప్రతి 5000



మందికి ఒక ఏఎన్ఎం ఉండాలని కావున, తెలంగాణ రాష్ట్రంలోని నాలుకోట్ల మందికి ఎంతమంది ఏఎన్ఎం అవసరమో అంత మందికి రిక్రూట్మెంట్ ఏర్పాటు చేసి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జన్ను అనిల్, జిల్లా నాయకులు గజ్జి దయాకర్, వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ మాదారపు రవికుమార్, నాగరాజు, వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్యామ్, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మారపల్లి మనోజ్ , శ్రీకాంత్,వెంకటేష్, సాయిలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి మళ్లీ ఆశీర్వదించండి : చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమనియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేశానని బీ ఆర్ ఎస్ అభ్యర్థిగా మళ్లీ ఆశీర్వదించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా హన్మకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.వరంగల్ పశ్చిమ శాసనసభ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుంచినా పేరును ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలని ఇన్నాళ్ల నా రాజకీయ జీవితంలో అండగా నిలిచిన తెలంగాణ వాదులు, గులాబీ శ్రేణులు, బుద్ధిజీవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా పదవీకాలంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో నడిపించాలని ప్రజలకు ఆపత్కాల సమయాల్లో అందుబాటులో ఉన్నానని ఈసారి మళ్లీ గెలిపిస్తే రానున్న రోజుల్లో అందరిని కలుపుకొని వెళ్తానని పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. మళ్లీ గెలిచి నియోజకవర్గ ప్రజల సేవకు పునరంకితమవుతానని నాతో ఇన్నాళ్లు అండగా నిలిచిన గులాబీ శ్రేణులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలను ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధం

2009 ఉద్యమ సమయంలో ఉమ్మడి జిల్లా నుంచి ఎమ్మెల్యేగా టీఆర్ఎస్ పార్టీతరపున ప్రాతినిధ్యం వహిస్తూ..ఉద్యమాన్ని ముందు ఉండి నడపడం జరిగిందని అదే సమయంలో నగర అభివద్ధి కోసం ప్రత్యేకంగా కాజీపేట బ్రిడ్జి నిర్మాణం కోసం నాటి ముఖ్యమంత్రి రోషయ్య, తర్వాతి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిలను నిధుల గురించి అడగగా, వారు ఒక్క రూపాయి విదిల్చింది లేదని గుర్తు చేశారు. కానీ తెలంగాణ వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ కాజీపేట బ్రిడ్జి నిర్మాణం కోసం 75 కోట్లు మంజూరు చేశారని ఆ పనులు కూడ తుది దశకు చేరాయని తెలిపారు. నాడు జిల్లా కేంద్రంలో కేవలం ఒక పబ్లిక్ గార్డెన్ మాత్రమే ఉండగా నేడు నగరంలోని అన్ని డివిజన్లలో పార్కులను ఏర్పాటు చేశామని భద్రకాళీ ట్యాంక్ బండ్, చిల్డ్రన్స్ పార్క్, పెట్‌పార్క్, జయశంకర్‌పార్క్‌వంటి పార్కులను అభివృద్ధి చేశామని వడవాడలా సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించామని హనుమకొండ గ్రంథాలయానికి నిధులు తెచ్చామని కాళోజి కళాక్షేత్రాన్ని నిర్మిస్తున్నామని మన బడి మన బాధ్యత పేరుతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.

అందరికీ అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్నానని అందరికీ అందుబాటులో ఉంటానని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. అపార్ట్మెంట్‌దర్శన్, అడ్డాములాఖత్, కార్మిక మాసోత్సవం, ప్రజలతో ముఖాముఖి, ఉద్యోగులతో ముఖాముఖి వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి వెళ్లడం జరిగిందని వారితో మమేకం అవుతూ సమస్యల పరిష్కారానికి కషి చేశానని. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడం జరిగిందని ఇకపై సైతం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవ చేస్తానని నగర ప్రజల జీవన ప్రమాణాలు, వసతుల కల్పనకు సైతం కృషి చేశామని సైకిల్ ట్రాక్, కమ్యూనిటీ హాళ్లు, షాదీ ఖానా, గుసుల్ ఖానాలను నిర్మించడం జరిగిందని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందేలా కషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నగుర్ల వెంకటేశ్వర్లు, కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, వేముల శ్రీనివాస్, శారద ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

ఎమ్మెల్యే రమేష్ హ్యాట్రిక్ విజయం సాధించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మళ్లీ మూడవసారి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన నందున పర్వతగిరి బిఆర్ఎస్ నాయకులు మంగళ వారం సిఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే రమేష్ హ్యాట్రిక్ విజయం సాధించాలని లక్ష ఓట్ల మెజార్టీ రావాలని జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ ఇమామే జామీన్ చేతికి కట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసిలు మేడిశెట్టి రాములు,లునావత్ పంతులునాయక్,మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, రైతు బంధు మండల కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, ఎంపీటీసీ మాడుగుల రాజు, చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, ఏ ఎం సి మార్కెట్ డైరెక్టర్ ఏకాంతం,మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మూడవ సారి ఎం ఎల్ ఏ అభ్యర్థిగా ప్రకటన చేసిన సందర్భంగా అరూరి రమేష్ ను మంగళవారం పర్వతగిరి మండల వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు బొట్ల మధు, శ్రావణ్, దబ్బెట నరేష్, కోరుకొండ రాజు, డప్పు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో ప్రత్యేక పూజలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ హ్యాట్రిక్ విజయం సాధించాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ సన్నిధానంలో మంగళవారం చింత నెక్కొండ బిఆర్ఎస్ నాయకులు గటిక మహేష్, మడూరి రాజు, దుండి సురేష్, పూజారి రాజు, పనికెర విజేందర్,దబ్బెట విజేందర్, గొర్ల రంజిత్ శ్రీకాంత్, మామిండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



దౌలత్ నగర్‌లో సంబరాలు...

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరూరి రమేష్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా మండలంలోని దౌలత్ నగర్‌లో మంగళవారం నాయకులు గద్దల రాజు, యువజన నాయకులు బర్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అభిమానులు, గ్రామస్తులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

ఆరూరిని కలిసిన కడిపికొండ నాయకులు

కాజీపేట : వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరూరి రమేష్ కు మూడోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా గ్రేటర్ వరంగల్ కడిపికొండ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు ఆరూరి రమేష్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దర్గా సొసైటీ చైర్మన్ వనం రెడ్డి, మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, యుత్ అధ్యక్షులు కుంభం శాంతి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

డంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

నవతెలంగాణ-కాజీపేట

మద్యం సేవించి వాహనాలను పట్టుబడిన వారిలో ఇద్దరికీ జైలు శిక్ష విధించినట్లు కాజీపేట ట్రాఫిక్ సిఐ కే సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనాలను పట్టుబడిన వారిని మంగళవారం కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే విద్యాసాగర్ రావు ఇద్దరికీ రెండు రోజులు జైలు శిక్ష విధించగా వారిని మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించడం జరిగింది.

అలాగే మరొక 18 మందికి 2400 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి అన్నారు.

కోటిమొక్కల కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-వేలేరు



మండలకేంద్రం వేలేరులోని రైతు వేదికలో ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో మండల, గ్రామాల అధికారులతో కోటిమొక్కల ప్లాంటేషన్ ప్రోగ్రామ్ సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపిపి సమ్మిరెడ్డి, జెడ్పీటీసి చాడ సరిత మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో బాగంగా సిఎం కేసిఆర్ ఆధ్వర్యంలోని ప్రభుత్వ ఆదేశం మేరకు ఈ నెల 26న కోటిమొక్కలు నాటుటలో భాగంగా అన్ని ఏర్పాట్లు చేసుకొని మండలంలోని అన్నిగ్రామాల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా కృషిచేసి, ప్రణాళికతో విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అంగోతు సంపత్, కో-అప్షన్ జానీ, సర్పంచ్ మోహన్, ఎంపిఓ విమల, ఎపిఓ విజయ, ఆర్ఐ సమ్మయ్య, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

హరితహారం విజయవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినితానాజీవాకాడే



నవతెలంగాణ-వర్ధన్నపేట

మాస్ ప్లాంటేషన్లో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో 500 మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్వినితా నాజీ వాకాడే అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ, కమిషనర్ జోనాలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని మాట్లాడుతూ మాస్ ప్లాంటేషన్‌లో భాగంగా తెలంగాణకు హరితహారం కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. వర్ధన్నపేట పురపాలక సంఘంలో తెలంగాణకు హరితహారం ఒక్క రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమం సంబంధించి పురపాలక సంఘం నందు సంగెపు వాగు వద్ద ఉన్న స్మశాన వాటిక స్థలం ఎంపిక చేయడం జరిగిందన్నారు. 26న జరిగే మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ నుండి 500 మొక్కలు నాటడం లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో జరుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి సంబంధింత అధికారులకు 20 రోజులలో పనులు అన్ని పూర్తి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఈ బండి అనిల్, కాంట్రాక్టర్,సిబ్బంది పాల్గొన్నారు.

వేతన సవరణ కమిషన్‌ను వెంటనే నియమించాలి

నవతెలంగాణ-శాయంపేట

ఉద్యోగ ఉపాధ్యాయులకు వేతన సవరణ కమిషన్ వెంటనే నియమించాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నేబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గట్లకానిపర్తి, పెద్దకోడెపాక, మైలారం, శాయంపేట, మాందారిపేట గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశాలలో ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు.జూన్ 31 తో గత పిఆర్సి సమయం ముగిసినందున, జులై 1 నుండి రావలసిన నూతన వేతన సవరణ స్కేల్స్ కోసం ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిషన్ను నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర భృతిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశాలలో టిపిటిఎఫ్ నాయకులు బిల్లా సుబ్బారావు,జిల్లా నాయకులు చంద్రగిరి లక్ష్మయ్య, కుమారస్వామి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనంపల్లి దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-కమలాపూర్



రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పై మైనంపల్లి హనుమంతరావు అనుచిత వ్యాఖ్యలు నిరసనగా మైనంపల్లి హనుమంతరావు దిష్టి బొమ్మను టిఆర్ఎస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ కూ డలి సమీపంలో మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను మండల బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మచ్చలేని నాయకుడిగా పేరొందిన గొప్ప నాయకుడు తన్నీరు హరీష్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి హనుమంతరావును పార్టీ నుండి సస్పెండ్ చేయాలని అధిష్టానాన్ని కోరుతామన్నారు.ఈ కార్యక్రమంలో కెడిసిసిబి డైరెక్టర్ పేరండ్ల కృష్ణప్రసాద్, మాజీ జెడ్పీటీసీ నవీన్ కుమార్, మాజీ ఎంపిపి లక్ష్మణరావు, కానిపర్తి సర్పంచ్ మాట్ల రవీందర్, వార్డు సభ్యులు ఎండపెల్లి మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుల్ల వినోద్ కుమార్, బాస్పటి వీరేశం, వరికోలు రమేష్, పసరగొండ నాగేందర్, విజయ్, రాజేశ్వర్ రావు, మారపల్లి ప్రభాకర్, రాజు, తిరుపతి, యుగెందర్, మురళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మేకిరి దామోదర్‌కు కీర్తి పురస్కారం

నవతెలంగాణ-పర్వతగిరి



పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం హైదరాబాద్ వారు ప్రతి ఏడాది వివిధ రంగాలలో విశేష కృషిచేసిన 45 మంది ప్రముఖులకు కీర్తి పురస్కారాలను అందజేస్తుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం పర్వతగిరి మండలంలోని గోపనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న మేకిరి దామోదర్‌కు విద్యారంగంలో గత 25 ఏళ్లుగా చేస్తున్న విశేష కృషికి గాను కీర్తి పురస్కారాన్ని అందజేస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్, వైస్ ఛాన్సలర్ తంగెడ కిషన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా దామోదర్‌ను సర్పంచ్ పంజ మహేష్, ఉపసర్పంచ్ సూర అశోక్, ఎంపిటిసి సూర రమేష్, హెచ్ఎంలు పూర్ణచందర్‌రావు, లింగమూర్తి, ఉపాధ్యాయులు ప్రణయ్ కుమార్, కరుణాకర్, శ్వేత, శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫార్, ఫరీద్, కుమారస్వామి, సదానందం, శ్రీధర్, సాహితీవేత్తలు అభినందించారు.

లింగ వివక్షతను విడనాడాలి

నవతెలంగాణ-శాయంపేట

పురుషులు, మహిళలు అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు లింగ వివక్షత విడనాడాలని ప్రజ్వల్ రైతుసంఘం, బిసిఐహెచ్ఎం ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ అన్నారు. ప్రజ్వల్ రైతు ఉత్పదారుల సంఘం శాయంపేట కార్యాలయంలో మంగళవారం పియు మేనేజర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. సమానత్వం, న్యాయం, విముక్తిపై ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని, పనిచేసే సమయంలో అందరూ సమానత్వంగా చూడాలని, మహిళలు అనే వివక్ష లేకుండా చూసుకోవాలన్నారు. మహిళలనూ ఆర్థికంగా పెంపొందించే విధంగా ప్రయత్నం చేయాలని, ప్రతి అవకాశాలలో మహిళలే ముందున్నారని సూచించారు.ఈ కార్యక్రమంలో రీజినరేటరీ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ అసోసియేట్ పియు మేనేజర్ అక్కల రమేష్, పియు మేనేజర్ బత్తిని శ్రీనివాస్, క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటికలో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 33వ డివిజన్ శాంతినగర్ స్మశాన వాటికలో పలు అభివృద్ధి పనులు మంగళవారం నిర్వహించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆదేశానుసారం 33వ డివిజన్ గౌరవ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ-సుధాకర్ ఆధ్వర్యంలో శాంతినగర్ స్మశానవాటికలో అండర్ డ్రైనేజీ నిర్మాణపనులతో పాటు స్మశాన వాటిక ప్రధాన రోడ్డు మార్గం పనులను మంగళవారం ప్రారంభించి పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో డివిజన్లో పలు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.శాంతినగర్ స్మశాన వాటికను మరింతగా అభివద్ధి పరిచేందుకు స్మశానవాటికలో రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ మీరిపెల్లి వినయ్, ఏఈ ఎండి ముసామిల్ అహ్మద్, కాంట్రాక్టర్ ఎస్ శ్రీనివాసులు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-కమలాపూర్

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏక్ రాజు కుటుంబానికి అభ్యుదయ గురుకుల విద్యాలయం పదవ తరగతి 2000-01 బ్యాచ్ విద్యార్థులు మృతుని సతీమణి కొయ్యడ సుజాతకు తమవంతుగా రూ.16,500 లు అందజేశారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర కార్యదర్శి ఆశోద భాస్కర్

నవతెలంగాణ-నెల్లికుదురు




ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్‌హెచ్‌ఎం క్రింద పనిచేస్తున్న అన్ని క్యాడర్‌ల ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఆసోద భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక వైద్యాధికారి వంశీకృష్ణకు నిరవధిక సమ్మె నోటీసును ఇస్తూ ప్రతిరోజు ఒక గంట సమయం నిరసన తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము గత కొన్ని ఏళ్ళగా నిధులు నిర్వహిస్తున్నామని, చాలీచాలని వేత నాలతో పనిచేస్తున్నామని, అందరూ ఉద్యోగుల మాదిరిగానే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలిపారు. ఎప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎన్‌హెచ్‌ఎం జిల్లా ఉద్యోగుల సంఘం కార్యదర్శి కస్తూరి విజయ లక్ష్మీ ప్రసన్న, మంజుల పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
బుధవారం 23 ఆగస్టు 2023

శంకర్ నాయక్‌ను దీవించండి : సంపత్ చారి

నవతెలంగాణ-ఇనుగుర్తి



దేవతలారా ప్రజల మనిషి ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను ముచ్చటగా మూడోసారి గెలిచేందుకు ఎమ్మెల్యే టికెట్ మీ కృప, పనితీరు వలన వచ్చిందని అత్యధిక మెజార్టీతో విజయం సాధించి మంత్రి అయ్యే విధంగా దీవించాలని సీతారామపురం గ్రామానికి చెందిన శంకర్ నాయక్ అభిమాని తాడూరి సంపత్ చారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి వెంకటేశ్వర స్వామి, కందిమల్లయ్య పల్లెలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, తెలంగాణలోని శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నాడు. ఈ మేరకు స్వామివారిని కాలినడకతో తిరుపతి మెట్లు ఎక్కి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. మల్లన్న స్వామికి వెండి కళ్ళు కోర మీసాలు చేసి మొక్కులు తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మానుకోట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రజాభిమానం దేవతల దీవెనలతో భారీ మెజారిటీతో గెలిచి మంత్రి కావడం ఖాయమని అన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

మహిళలు ఆర్థికంగా అబివృద్ధి చెందినప్పుడే ఉచిత కుట్టు శిక్షణకు సార్థకత ఉంటుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఉష దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఈరవెన్ను, చెన్నూరు, వావిలాల గ్రామాల్లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను సందర్శించి కుట్టు శిక్షణ పొందిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇరవెన్నులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. మహిళ సాధికారిక ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. మహిళ సంక్షేమంతో పాటు అభివృద్ధి సంక్షేమాలకు అధిక ప్రాధాన్యత నిస్తున్న మంత్రి ఎర్రబెల్లికి మహిళలందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ముస్కు నిర్మల చంద్రబాబు, ముస్కు రజిత కరుణాకర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, డిపిఎం రవీందర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన, సిసి కారు పోతుల వెంకటేశ్వర్లు, కుట్టు శిక్షణ ట్రైనర్ బేజాడి సుమలత, రైతు బంధు సమితి మండల డైరెక్టర్ గుగులోతు యాదలక్ష్మి, సిఏలు గుగులోతు విజయ, రమతో పాటు శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు. అనంతరం ఈరవెన్ను గ్రామానికి చెందిన దామెర సోమన్న, సంపంగి బాలయ్య, వల్లపు గట్టయ్య, కొంతం చంద్రయ్య, లంక అమతమ్మలు ఇటీవలే మృతి చెందడంతో కుటుంబాలను ఉషదయాకర్‌రావు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు.

కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు వచ్చేశాయి

నవతెలంగాణ-దంతాలపల్లి



దంతాలపల్లి మండల పరిషత్ కార్యాలయం గదిలో ఉన్న ఈ పెద్ద పెద్ద అట్టపెట్టెలు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన క్రీడా కిట్లు మండలంలోని 17 గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసినప్పటికీ ఆడుకునేందుకు ఎలాంటి ఆట వస్తువులు కేటాయించలేదు. క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. ఈ క్రమంలో వీటిని వినియోగంలోకి తీసుకురావడంతో పాటు క్రీడాకారులకు క్రీడలపై ఆసక్తిని పెంపొందించడం, వారు సాధన చేసేలా ప్రతి గ్రామానికి ప్రభుత్వం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పేరిట వీటిని అందించనుంది.

నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని నిరుపేద కుటుంబానికి చేందిన చాట్ల భద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించి 8500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, యూత్ నాయకులు గుడి సతీష్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యాకూబ్ పాషా, జిల్లా నాయకులు కత్తి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, నాయకులు మండల మల్లేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సెయింట్ పాల్స్‌కు లాప్టాప్స్, ట్యాబులు ప్రధానం

నవతెలంగాణ-జనగామ



సెంటు పాల్స్‌కు లాప్టాప్స్ ట్యాబులు ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ సంస్థ అందించింది. మంగళవారం పాఠశాల ఫాదర్ మరియా జోసెఫ్ మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి గాను ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన పరీక్షలలో ఉత్తమ ప్రతిభను మా పాఠశాల ఉత్తమ ప్రతిభను కనబరిచి అనేక మేడం క్యాష్ ప్రైజ్ అందుకున్నార న్నారు. నిరంతరం విద్యార్థులను పోటీ పరీక్షలకు తయారుచేస్తున్న పాఠశాలను ఉత్తమ పాఠశాలగా కూడా ఎంపిక చేసిందని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించని ఫాదర్ విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి సుధాకర్ తెలిపారు. నూతన అధ్యక్షునిగా కొల్లావజ్జిలా రమేష్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా ఏడునూతల ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా ఓలేటి వెంకటాచార్యులను, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-పెద్దవంగర



గిరిజనుల జోలికి వస్తే ఖబర్దార్ రేవంత్ రెడ్డి అని ఎంపీటీసీల ఫోరం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం బీఆర్ఎస్ గిరిజన నాయకులు ఆయన విగ్రహాన్ని దగ్ధం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గిరిజనుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం తగదన్నారు. ఐక్యంగా ఉన్న గిరిజనుల్లో వర్గీకరణ పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూడడం సిగ్గుచేటన్నారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి గిరిజనుల జోలికొస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి, మౌలిక వసతులు కల్పిస్తున్న ప్రభుత్వంపై చౌకబారు విమర్శలు చేయడం రేవంత్ రెడ్డి మానుకోవాలన్నారు. గిరిజనుల జోలికి వస్తే రేవంత్ రెడ్డిని అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచులు పటేల్ నాయక్, భీమా నాయక్, గోపాల్ నాయక్, రాజేందర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకన్న నాయక్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న నాయక్, మండల గిరిజన నాయకులు జాటోత్ దస్రు నాయక్, హేమాని నాయక్, శంకర్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటిషిప్, ఉద్యోగ మేళా

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా ఉపాధి కార్యాలయం మహబూబాబాద్ అధ్వర్యంలో ఐ.టి.ఐ పూర్తి చేసి ఉన్న అభ్యర్థులకు మహబూబాబాద్ జిల్లాలోని వీరభద్ర ఐ.టి.ఐ. నందు ఈనెల 25న అప్రెంటిషిప్, ఉద్యోగ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఆర్.డి.యన్.వి.రామకృష్ణ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని వరుణ్ మోటార్స్ కంపెనీ నందు ఐ.టి.ఐ. పూర్తి చేసి ఉన్న అభ్యర్ధులకు అప్రెంటిస్ షిప్ శిక్షణతో పాటు స్టైఫండ్‌ను అందిస్తారు. శిక్షణానంతరం నేషనల్ అప్రెంటిస్ షిప్ సర్టిఫికేట్ ను అందజేస్తారని మరియు ఆదే కంపెనీలో ఉద్యోగం కల్పిస్తారని ఐ.టి.ఐ. పూర్తి చేసిన అభ్యర్థులే కాకుండా డిప్లొమా(మెకానికల్, ఆటోమొబైల్), బి.టెక్ (మెకానికల్) అభ్యర్థులకు కూడా వరుణ్ మోటార్స్‌లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆసక్తి ఉన్నవారు 25.08.2023 నాడు ఉద్యోగ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికేట్లతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి తెలియజేశారు. మహబూబాబాద్‌లోని ముకుంద థియేటర్ పక్క సందులో ఉన్న వీరభద్ర ఐటిఐలో ఉద్యోగ మేళ నిర్వహించనున్నట్లు తెలిపారు.

మద్యం షాపుల లక్కు... కిక్కు..!

డివిజన్లో 21 షాపులు, 22 కోట్ల 10 లక్షల ఆదాయం

మహిళా మణులకు నాలుగు షాపులు

పెద్దవంగరలోని ఒక షాపుకు అత్యధిక దరఖాస్తులు 116

నవతెలంగాణ-తొర్రూరు

అదృష్టవంతులను 'కిక్కు' వరించింది. మద్యం షాపులు దక్కించుకున్న వారిలో జోష్ నింపగా... డ్రాలో పేర్లు రానివారు నిరాశ పడ్డారు. తొర్రూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాలకుగాను 21 షాపులు కేటాయించబడ్డాయి. 2023-25 ఎక్సైజ్ కొత్త మద్యం పాలసీ టెండర్ల లో భాగంగా 21 దుకాణాల కోసం జిల్లా కేంద్రంలో కలెక్టర్ డ్రా చేసి విజేతలను ప్రకటించారు. డివిజన్లో 21 షాపులలో తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో ఏడు షాపులకుగాను 324 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అమలాపురంకు చెందిన రవి, వరంగల్ గీసుకొండకు చెందిన జి.రవి, తొర్రూంకు చెందిన పి.అనంతలక్ష్మి, సామరామూర్తి, ఎల్లందుకు చెందిన సైదులు, నయనాలకు చెందిన పి.నవీన్, పెద్దనాగారంకు చెందిన జి.శ్రీనివాసులను లక్కువరించింది. అలాగే చిన్న గూడూరులోని ఒక షాపుకు 53 దరఖాస్తులు రాగా తొర్రూర్‌కు చెందిన కొండా పుష్ప షాపును దక్కించుకుంది. పెద్దవంగర మండలంలోని ఒక షాపుకు 116 దరఖాస్తులు రాగా కేసముద్రంకు చెందిన బోనగిరి శ్రీధర్ కైవసం చేసుకున్నారు. దంతాలపల్లి మండలంలో రెండు షాపులకు ఒకటవ షాపుకు 68 దరఖాస్తులు రాగా బి.వైదేహి మహబూబాబాద్, రెండవ షాపుకు 40 దరఖాస్తులు రాగా మరిపెడ మండలం సీతారాంపురంకు చెందిన జి.సుందరయ్య దక్కించుకున్నారు. నెల్లికుదురు మండలంలోని మూడు షాపులకు గాను ఒకటవ షాపుకు 40 దరఖాస్తులలో ఖమ్మంకు చెందిన పి.సైదులు, రెండవ షాపుకు 40 దరఖాస్తులలో నల్లబెల్లి అంబేద్కర్ కాలనీకి చెందిన ఏ.నర్సయ్య, మూడవ షాపుకు 64 దరఖాస్తులు రాగా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన జి.సురేష్ చేజిక్కించుకున్నారు. నర్సింలపేట మండలంలో రెండు షాపులకు గాను ఒకటవ షాపుకు 47 దరఖాస్తులు రాగా గూడూరుకు చెందిన జి.శ్రీనివాస్, రెండవ షాపుకు 44 దరఖాస్తులు రాగా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన జి.మధులను వరించింది. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు షాపుల్లో ఒకటవ షాపుకు 60 దరఖాస్తులు రాగా బిక్కుమల్లకు చెందిన వి.నగేష్, రెండవ షాపుకు 56 దరఖాస్తులు రాగా నర్సింహులపేటకు చెందిన ఈ.ఉప్పలయ్య, మూడవ షాపుకు 43 దరఖాస్తులు రాగా బిక్కుమల్లకు చెందిన బి.వెంకన్న, నాలుగవ షాపుకు 68 దరఖాస్తులు రాగా ఖమ్మం ఇస్లావత్ తండాకు చెందిన యాకేందర్, ఐదవ షాపుకు 42 దరఖాస్తులు రాగా టీ పాలెం కొక్కిరేణికి చెందిన గుండాల మౌనిక కైవసం చేసుకున్నారు. ఈ షాపుల నిర్వహణకు రెండేళ్ల కాలపరిమితి ఉంది. షాపులను దక్కించుకున్న వారు సంతోషంలో మునిగితే ఎలాగా మిగతావారు నిరుత్సాహపడ్డారు.

నారీమణులకు నాలుగు షాపులు...

తొర్రూరు డివిజన్ పరిధిలోని 21 షాపుల్లో నాలుగు షాపులను నారీమణులు దక్కించుకున్నారు. చిన్నగూడూరు ఒకటో షాపు, తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని మూడవ షాపు, దంతాలపల్లి ఒకటవ షాపు, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ షాపును మహిళలు దక్కించుకున్నారు.

అత్యధిక దరఖాస్తులు 116...

డివిజన్ పరిధిలోని 21 మద్యం షాపుల్లో తొర్రూరు మున్సిపల్ పరిధిలోని ఆరవ షాపుకు అతి తక్కువ గా 31 దరఖాస్తులు రాగా, పెద్ద బంగారం మండలంలో జనరల్ కేటగిరీలో ఉన్న ఒకే ఒక్క షాపుకు అత్యధికంగా 116 దరఖాస్తులు వచ్చాయి.

షోయాబుల్లాఖాన్ వర్ధంతి వేడుకలు





నవతెలంగాణ-నరసింహులపేట

అక్షర యోధుడు షోయాబుల్లాఖాన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క జర్నలిస్ట్ కృషి చేయాలని టియూడబ్ల్యుజె(ఐజెయూ) ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా ఉపాధ్యక్షులు చిమ్ముల సాయిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం నర్సింహులపేట మండల కేంద్రంలో షోయాబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాయిరెడ్డి మాట్లాడుతూ అక్షరాన్ని అగ్నికణంగా మలిచి హైదరాబాద్ సంస్థానంలోని దొరలు, దేశ్ ముఖ్‌లు, రజాకార్లు సాగిస్తున్న ఆగడాలను, నిజాం నియంత్రత్వ పరిపాలనను సవాల్ చేస్తూ నిప్పుకణీవంటి అక్షరాలతో నిజాం గుండెల్లో దడపుట్టించిన అక్షరవీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ అని అన్నారు. పూర్వపు హైదరాబాద్ రాష్ట్ర విముక్తి ఉద్యమ, స్వాతంత్ర్య సమరచరిత్రలో ప్రముఖపాత్ర పోషించిన షోయబ్, నిజాం ప్రభుత్వం పత్రికలను ఉక్కుపాదంతో అణచివేస్తున్న రోజుల్లోనే ప్రభుత్వ దమనకాండలకి వ్యతిరేకంగా 1947 నవంబర్ 15వ తేదీ న "ఇమ్రోజ్" పత్రికను స్థాపించి నిజాం ప్రభుత్వ నిరంకుశ విధానాలను, రజాకర్ల ఆకత్యాలను ఎండగట్టారని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి జర్నలిజంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉన్నత ఉద్యోగావకాశాలు ఉన్నా వదిలేసి అతి తక్కువ ఉపాధి వేతనం కల జర్నలిజాన్ని ఎంచుకొని సమాజం పట్ల తన కున్న బాధ్యతను చాటుకున్నారని అన్నారు. షోయబ్ ఉల్లా ఖాన్ మరియు అతడి బావమరిది ఇస్మాయిల్ ఖాన్లపై చప్పల్ బజార్ కూడలి వద్ద ఖాసీంరజ్వీ అతని అనుచరులు తుపాకులతో కాల్పులు జరపగా షోయబ్ నేలకొరిగాడన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చౌడవరపు శ్రీనివాస్, కొండబత్తిని రవి, రేఖ ఉపేందర్, కోల యాకన్న, నిమ్మల నరేష్, కొమిరె యాకస్వామి, చిదిమిల్ల గణేష్, కల్లెడ మధు, బొబ్బ రాజు, ఎర్రనాగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గార్ల : పత్రిక స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన తొలి కలం వీరుడు షోయబుల్లాఖాన్ అని టియుడబ్ల్యుజే, ఐజెయు జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బుడాన్ అన్నారు. కలం వీరుడు షోయాబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలను స్థానిక నెహ్రూ సెంటర్‌లో ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద షోయబుల్లాఖాన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛ కాపాడేందుకు సాగించిన పోరాటా పటిమలను మననం చేసుకోని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె ఐజెయు సంఘం సభ్యులు ఎన్. శ్రీనివాస్, ఆర్. శంకర్, కృష్ణ కుమార్, యం. శ్రీకాంత్, కె.ఈశ్వర లింగం, వి. నాగేశ్వరరావు, న్యాయవాది జె. విశ్వ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ పానుగంటి రాధాకృష్ణ, వివిధ సంఘాల బాధ్యులు యం.వినోద, వై. రాజశేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నర్మెట్ట బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా సుధాకర్

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండల బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా నేరిటి సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు శివరాజు, ఎంపీపీ గోవర్ధన్, జెడ్పీటీసీ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, నియోజక వర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ గుజ్జ సంపత్ రెడ్డి ఆదేశాల మేరకు నర్మెట్ట మండలంలో నూతన బిఆర్ఎస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్ నిరేటి సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్, సర్పంచ్ కిరణ్, అనిత మంగానియ నీలలాలు, పవని జయరామ్, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధం కావాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ-పెద్దవంగర

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం క్రియాశీలక పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్ నాయక్, నాయకులు చింతల సురేష్, వల్లల శ్రీనివాస్, కూరపాటి ఆంజనేయులు, కోట వెంకటేశం, కోట మురళి తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలను పరిష్కరించి రెగ్యులర్ ఎంఈఓను తక్షణమే నియమించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని టీపిటిఎఫ్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలను సందర్శించి ఆ సంఘం మండల అధ్యక్షుడు జి.బాలు అధ్యక్షతన నైనాల ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ప్రవీణ్ కుమార్, జీ.ఉదయ్ కిరణ్, యం.రవి, జే.రాజు, వై.గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు దిశగా కార్యకర్తలకు కృషి చేయాలి

బీజేపీ ఎమ్మెల్యే భూడాన్ ముర్ము

నవతెలంగాణ-నర్సింహులపేట

రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీని గడపగడపకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని నియోజకవర్గ పరిశీలకుడు, ఒరిస్సా బిజెపి ఎమ్మెల్యే భూడాన్ ముర్ము అన్నారు. సోమవారం నర్సింహులపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని డోర్నకల్ నియోజక వర్గ నాయకులు భానోత్ ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆయన హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా, ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. అనంతరం ఒరిస్సా బీజేపీ ఎమ్మెల్యే బుధాన ముర్మును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్, దోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ పూర్ణచందర్ రెడ్డి, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకురాలు దేవిక నాయక్, నాయకులు బుల్లెట్ కృష్ణ, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నోడల్ అధికారులు ఎన్నికల విధులను పటిష్టంగా నిర్వహించాలి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల విధులు కేటాయించిన నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు. నిర్వహించేందుకు 19 విభాగాలకు అధికారులను నియమిస్తూ సమన్వయంతో విధుల నిర్వహణలో చేపట్టాల్సిన బాధ్యతాయుత పనులను తెలియజేసారు. ఎం.సి.సి. అధికారిగా పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్‌ను, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ అధికారిగా జెడ్పి సిఈఓ. రమాదేవితో పాటు జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి హైమావతిలకు విధులు కేటాయించారు. అలాగే ఈటీపీబీఎస్ అధికారిగా గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్‌కు, మెటీరియల్ అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి నర్మద, ఎన్నికల నిర్వహణకు శిక్షణ అధికారిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, హెచ్.ఆర్. అధికారిగా ముఖ్య ప్రణాళిక అధికారి పి.సుబ్బారావును, సంక్షేమ అధికారిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రునాయక్, వోటింగ్, పోలింగ్ సిబ్బంది ఏర్పాటుకు జెడ్పి సిఈఓ.రమాదేవి, ఫిషరీస్ అధికారిణి నాగమణి, ఈ.వి.ఎమ్., వి.వి.పాట్‌లకు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్. రవాణాకు జిల్లా రవాణా అధికారి రమేష్ రాథోడ్, స్వీప్ అధికారిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, లా అండ్ ఆర్డర్ అధికారిగా అదనపు ఎస్పీ చెన్నయ్య, బ్యాలట్ పేపర్ అధికారిగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహమూర్తి, మీడియా కోఆర్డినేషన్ అధికారిగా డి.పి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, ఐటి అధికారిగా ఈ.డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, అబ్జర్వర్‌లకు కో ఆర్డినేషన్ అధికారిగా ఈడీ ఎస్సి కార్పొరేషన్ అధికారి బాలరాజు, ఫిర్యాదులు పై స్పందించుటకు సి.పి.ఓ.కార్యాలయ అధికారిని విజయలక్ష్మి, ఏఎంటీ అధికారులుగా మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు, తొర్రూర్ ఆర్డీఓ నరసింహారావు, కమ్యూనికేషన్స్ అధికారిగా జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు నర్సింహమూర్తిలను నియామకం చేశారు. నియమించిన అధికారులు ఎన్నికల విధులను పారదర్శకంగా, జవాబు దారితనంతో అంకితభావంతో పనిచేయాలన్నారు. ములుగు నియోజకవర్గంలోని గంగారాం, ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలాలలో సిగ్నల్స్ పై ఆయా ప్రాంతాలలో దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పి సిఈఓ, విధులు కేటాయించిన సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం కమీషన్ ప్రభుత్వం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బచ్చన్నపేట

కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా కమిషన్ ప్రభుత్వం అని కర్ణాటక ఎమ్మెల్యే సిద్దు సవాడి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు ఎమ్మెల్యే ప్రవస్ యోజనలో భాగంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ల ముందు కెసిఆర్ డబల్ బెడ్ రూమ్‌లు, పెన్షన్లు పెంచుతామని, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మళ్ళీ అబద్ధపు హామీలు ఇస్తూ ఎలక్షన్‌లోకి వస్తున్నాడు. ఇలాంటి అబద్ధపు మాటలు మోసపూరిత మాటలకు ప్రజలు మోసపోవద్దని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దేశంలో ఎన్నో అల్లర్లు జరిగాయి. బాంబు పేలుళ్లు జరిగాయి కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగలేదన్నారు. జనగామ ఎమ్మెల్యేగా గెలవడానికి బిజెపికి మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ ప్రాంతంలో బేజాడి బీరప్ప లాంటి నాయకులు ఉన్నారన్నారు. తెలంగాణలో కర్ణాటక కంటే ఎక్కువగా బిజెపికి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. ఈ ప్రాంతంలో 60, 40 నిష్పత్తిలో బిజెపి అధికారంలోకి రాగడానికి అవకాశాలు అవకాశాలు ఉన్నాయన్నారు. ఒక్క మోడీని ఓడించడానికి 26 పార్టీలు కలసి కుట్ర కుట్ర పన్నుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప , జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చౌడ రమేష్, శివరాజ్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, కోపరేటివ్, కొడవలూరు ఎంపీటీసీ శైలజ రమేష్, మండల సీనియర్ నాయకులు చంద్రమౌళి, నాగేష్, సరేందర్ రెడ్డి, సందెల రాములు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పైననే కరెంటు స్తంభాలు

డబుల్ విస్తరణకు సమాయత్తం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గత పది 12 సంవత్సరాల క్రితం ఈరవెంటీ గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు అయినప్పుడు పాలకుర్తి నుండి సబ్ స్టేషన్‌కు మెయిన్ లైన్ తీసుకెళ్లారు. అప్పటికే గత 20 సంవత్సరాల నాటి మహావృక్షాలను తొలగించారు. రోడ్డుపై నాటిన కరెంటు స్తంభాలు బీటీ రోడ్డుకు ఆనుకొని మూడు అడుగుల దూరం మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ అదే రోడ్డుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో డబుల్ రోడ్డుగా విస్తరిస్తున్నారు. రోడ్డు విస్తరణ కారణంగా రోడ్డుపై ఉన్న చెట్లను తొలగించారు. కానీ రోడ్డు పైనే ఉన్న కరెంటు స్తంభాలను మాత్రం ప్రక్కకు జరపడం లేదు. దీనివల్ల రోడ్డు విస్తరణ తర్వాత నైనా రోడ్డు ప్రక్కన విశాలమైన వృక్ష సంపద పెంచుటకు అవకాశం లేకుండా పోయిందని స్థానిక ప్రజలు ప్రయాణికులు నిరాశ చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్డుపైనున్న కరెంటు స్తంభాలు తొలగించుటకు ప్రత్యేకమైన నిధులు కేటాయించి కరెంటు డిపార్టెంట్ ద్వారా రోడ్డుకు 50 అడుగుల దూరంలో లైను గుంచాలని సామాజిక వేత్తల ఆకాంక్ష. కాగా దీనిపై కరెంటు డిపార్ట్మెంట్ వారిని సంప్రదించగా రోడ్డు ప్రక్కన దూరం చేయుటకు స్థానికంగా భూములు ఉన్న రైతులు సహకరించడం లేదని వారు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మత్స్య పారిశ్రామిక సంఘం మండలాధ్యక్షులుగా కుమారస్వామి

నవతెలంగాణ-గార్ల

జిల్లా ప్రభుత్వ మత్స్య పారిశ్రామిక సంఘం నిర్వహించిన ఎన్నికలలో మండల నూతన అధ్యక్షుడుగా మైసా కుమారస్వామి, ఉపాధ్యక్షుడుగా మైసా అశోక్, కార్యదర్శిగా బోయిన అంజయ్యలు ఎన్నికైనట్లు సంబంధిత శాఖజారీ చేసిన ఉత్తర్వులను మంగళవారం విలేకరులకు అందజేశారు. డైరెక్టర్‌లుగా అంజయ్య, తిరుపతి దాస్, వీ రాస్వామి, వెంకన్న, లక్ష్మీ నారాయణ, పూర్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడుగా ఎన్నికైన కుమారస్వామి మాట్లాడుతూ మత్స్య శాఖ కమిటీ సభ్యులు హక్కుల పరి రక్షణకు, ప్రభుత్వం మత్స్య శాఖ కార్మికులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

నిత్యావసర సరుకులు అందచేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జంపన్న వాగు ఉప్పొంగడంతో ములుగు జిల్లాలోని కొండాయి గ్రామం పూర్తిగా జలదిగ్బంధంలో మునిగిపోయింది. జంపన్న వాగు ఉధృతికి ఆ గ్రామ ప్రజల ఇల్లు పూర్తిగా ధ్వంసం అవడంతో పాటు, వారిని ఆర్థికంగా కోలుకోలేని పరిస్థితులకు నెట్టివేసాయి. వరదల కారణంగా ఆ గ్రామంలో ఎనమిది మంది చనిపోవడం జరిగింది. అధిక వర్షాల వాళ్ల ఆర్థికంగా చితికిపోయిన ఆయా కుటుంబాలలో వ్యక్తులు చనిపోవడం వాళ్ల వారు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. ఇలాంటి సమయంలో వారికీ ఆర్థికంగా చేయూతనందించడానికి దాతత్వ సేవా సంస్థ-(అర్పణపల్లి) ఆధ్వర్యంలో వారికీ ఒక్కోక్కరికి 25కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సంఘం సభ్యులు పరుపేరునా ధన్యవాదములు తెలియచేసారు. సరుకులు అందించిన వారిలో సంఘ సభ్యులు సతీష్, కామగోని శ్రావణ్, సంతోష్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు ఒరిగేదేమీ లేదు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గంలో ఎమ్మెల్యే రాజయ్యకు బదులు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్టు ఇచ్చినంత మాత్రాన ఈ ఇద్దరూ నాయకులతో నియోజకవర్గ ప్రజలకు ఒరిగేదేమీ లేదని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడియం 9 ఏండ్లు మంత్రిగా ఉండి, తెలంగాణ రాష్ట్ర పాలనలో మాజీ డిప్యూటీ సీఎంగా పనిచేసి చేయలేని పనులు, ఎమ్మెల్యేనైతే మున్సిపాలిటీ ఏర్పాటు, అభివృద్ధిఏంటో చూపిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం, ఓబీసీ సెల్ జిల్లా జాయింట్ కో ఆర్డినేటర్ కోల శ్రీనివాస్, కలకోల రఘు, జంపాల శ్రీను, పొన్న శేఖర్, గుర్రం సోమయ్య, యాదగిరి పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ బచ్చన్నపేట మండల ఇంఛార్జీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల సమీక్ష మంగళవారం నిర్వహించారు. ఈ సమీక్షకు బచ్చన్నపేటకో ఇన్చార్జి అల్వాల నర్సింగరావు మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బచ్చన్నపేట మండల ఇంచార్జి కొంపెల్లి అంబేద్కర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగలంతా ఏకతాటిపైకి వచ్చి వర్గీకరణ లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. దాంట్లో భాగంగా కమిటీ నిర్మాణాలను త్వరత్వరగా పూర్తిచేసి హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో సేవకులంతా సమిదల్లాగా పోరాటం చేయాలని ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాలలో కమిటీలు వేసి మన ఐక్యతను చాటాలని మనల్ని మోసం చేస్తున్న ప్రభుత్వాలను ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని మోసం చేస్తున్న ప్రభుత్వాలకు చెంపపెట్టుగా హైదరాబాదులో జరిగే విశ్వరూపం మహాసభ ఉండబోతుందని ఆ విశ్వరూప మహాసభ నా భూతో నాభవిష్యత్తు అనే విధంగా జరగబోతుందని అన్నారు. 12% ఉన్న మాదిగలను మోసం చేయాలని చూస్తే ఏ పార్టీ అయినా రాజకీయంగా సమాధి కాక తప్పదని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్లో చట్టబద్ధత తీసుకురావడం ద్వారా ఎస్సీలలో ఉండబడుతున్నటువంటి 59 కులాల హక్కులను కాపాడిన వారు అవుతారని వారి జీవితాలలో వెలుగు నింపడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అనేక సందర్భాలలో దళితుల సాధికారతయని దళితుల సంక్షేమ మాకేయమని ప్రభుత్వాలు హామీలు ఇస్తున్న క్షేత్రస్థాయిలో వాటిని అమలుపరిచే దిశగా ప్రభుత్వాలు ఫెయిల్ అవుతున్నాయని అన్నారు. ఎస్సీలకు కావాల్సిన వర్గీకరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి మండల నాయకులు అల్వాల రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అల్వాల అనిల్ మాదిగ, సీనియర్ నాయకులు నల్ల అంజయ్య మాదిగ, మాజీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారు, పట్టణ అధ్యక్షులు భామండ్లపల్లి బాలరాజు, జయాల రమేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో వయోవృద్ధులకు పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సదుపాయాల కల్పన తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రా నిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీప్యాట్‌ల పనితీరుపై అనుమా నాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతో చైతన్యం కలిగిఉన్న వయోవృద్ధులు ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. 80 ఏండ్లు పైబడిన వయో వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును కల్పించిందని వివరించారు. ఈ సదుపాయాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వయో వృద్ధుల కోసం ఇప్పటికే ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్, వీల్ చెయిర్ వంటి సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రత్యేక క్యూలైన్, సిటింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, ఇతర కార్యాలయాల్లో నమూనా కేంద్రాలు కూడా నెలకొల్పామన్నారు. ఓటు హక్కు కలిగిఉన్న ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె సత్య పాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గం సూరయ్య, టిఎపిఆర్ఎ ప్రెసిడెంట్ జగన్నాథం, జనరల్ సెక్రటరీ రాజయ్య, ఎలెక్షన్ సెల్ డిటి లు విజయ్ కుమార్, అనిస్ ఫాతిమా, వయోవద్దులు పాల్గొన్నారు.

ఉన్నతి కార్యక్రమం విజయవంతం చేయాలి

రాష్ట్ర పరిశీలకులు ఎన్ఎస్ఎస్ ప్రసాద్



నవతెలంగాణ - ములుగు

పాఠశాల విద్యాశాఖలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉన్నతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విద్యార్థులకు చేరేలా కృషి చేయాలని ఉన్నతి కార్యక్రమం రాష్ట్ర పరిశీలకులు జాయింట్ డైరెక్టర్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉత్తమ ఫలితాలు సాధించడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ఉన్నతి శిక్షణా కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయిలో వాటి ఫలాలు విద్యార్థులకు చేరేలా కృషి చేయాలని అన్నారు. విద్యాశాఖ అధికారి పాణిని మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు నాలుగు విడతలుగా శిక్షణ ఇస్తామన్నారు. ఉన్నత పాఠశాలలలో విద్యార్థుల అభ్యసన స్థాయిలను తెలుసుకోవడంతో గాను ఎంపిక చేసిన 50 పాఠశాలలలో 29 ఆగస్టు నుండి మూడు రోజుల పాటు సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహ్వానితులుగా భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్, ఉన్నతి కార్యక్రమం కోర్స్ డైరెక్టర్ బద్దం సుదర్శన్ రెడ్డి, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, రిసోర్స్ పర్సన్ లు సూర్య నారాయణ, హమీద్, సైకం శ్రీనివాస్ రెడ్డి, కష్ణ, రమేష్, దేహముద్ వివిధ మండలాల ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు స్పెషల్ క్యాంపియన్‌లు

తహసీల్దార్ అల్లం రాజకుమార్



నవతెలంగాణ-గోవిందరావుపేట

1-10-2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇందుకోసం స్పెషల్ ఓటరు నమోదు క్యాంపియన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అల్లం రాజ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాల యంలో బూత్ సూపర్వైజర్లు బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా అల్లం రాజకుమార్ మాట్లాడుతూ 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయాల్సిన బాధ్యత బూత్ లెవెల్ అధికారులపై ఉందని అన్నారు. ఆగస్టు 26 ,27 సెప్టెంబర్ మూడు నాలుగు తేదీలలో ఓటరు నమోదు కొరకు స్పెషల్ క్యాంపియన్లు నిర్వహిస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ 19 వరకు నూతన ఓటర్ల నమోదుకు ఆస్కారం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జే మమత, ఆర్ఐలు రాజేందర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై రవికుమార్



నవతెలంగాణ-మంగపేట

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మంగపేట ఎస్సై రవికుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని, శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సెల్ ఫోన్లు అందుబాటులోకి వచ్చాక అంతర్జాలం వినియోగం విరివిగా పెరిగిపోయి వ్యసనంలా మారి పోయిం దని అన్నారు. అంతర్జాలంలో అనుచిత వెబ్ సైట్లను అనుసరిస్తే అనుకోని ఇబ్బందుల్లో పడవచ్చని అన్నారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టవద్దని, యూపిఐ వినియోగంలో అప్రమత్తంగా ఉండకపోతే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని మనకు తెలియకుండానే ఆర్థిక దోపిడీకి గురవుతామని వివరించారు. విద్యార్థి దశలో సెల్ ఫోన్లకు, అంతర్జాలం వినియోగానికి దూరంగా ఉండి చదువులపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు గూళ్ల వెంకటయ్య, అధ్యాపకులు మండల సంతోష్ కుమార్, మాలోత్ లక్ష్మణ, పాగి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పరామర్శ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన అజ్మీర బాలకిషన్, దారసోత్ గాశిరం, హాట్కర్ గోపి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న ముల్కల రాంరెడ్డి, సంతోషం శ్రీనివాసులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, సర్పంచ్ అజ్మీర్ రఘురాం నాయక్, యూత్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మహిళ మండల అధ్యక్షులు ఎంపిటిసి జాడి మహేశ్వరి, రమేష్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, ఓం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే నా బలం.. బలగం...

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి..

భారీ మెజారిటీ సాధించాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలే నా బలం బలగం అని మరోసారి ఆశీర్వదిస్తే అభివృద్ధిలో భూపాలపల్లిని ముందు వరుసలో ఉంచుతామని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి తెలంగాణలో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చి మరింత అభివద్ధి చేస్తామన్నారు. గతంలో కుగ్రామంగా ఉన్న భూపాలపల్లిని గత ఎమ్మెల్యేగా ఉన్న సిరికొండ మధుసూదనాచారి హయాంలో ప్రస్తుత తన హయాంలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుంచుతున్నామని అన్నారు. మరో మారు అవకాశం కల్పించాలని కోరారు. ఏవేవో కలలు కంటున్న నాయకులకు తగిన గుణపాఠం చెప్తామన్నారు. రాష్ట్రంలో మూడోసారి 100 పై చిలుకు సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర మీడియా కి ఉందని, తన గెలుపునకు మీడియా సహకారం ఉండాలని కోరారు. నియోజవర్గం వ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని తాకిన తరుణంలో మళ్లీ ఎలాంటి గ్రూప్ తగాదాలు లేకుండా ఒకే కుటుంబంగా సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం అధికారంలో రావడం కోసం పని చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో తనకు అవకాశం ఇచ్చారని, సద్వినియోగం చేసుకొని భూపాలపల్లిలో భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

మాజీ స్పీకర్ ను కలిసి సహకరించాలని కోరాం..

మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని సోమవారం హైదరాబాద్‌లో కలిసి తన గెలుపునకు సహకరించాలని కోరినట్లు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. మధుసూదనా చారి సానుకూలంగా స్పందించి సహకరిస్తానని హామీనిచ్చినట్లు తెలిపారు. భూపాలపల్లిలో మధుసూనాచారి, తాను టికెట్ కావాలని ఆశించినప్పటికీ ఇద్దరిలో ఒకరికే అవకాశం ఇవ్వాల్సి ఉండగా తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినట్లు తెలిపారు.

సెప్టెంబర్ 8న ముఖ్యమంత్రి పర్యటన

వచ్చే సెప్టెంబర్ 8 న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం, మెడికల్ కళాశాల ప్రారంభం, మంజూర్ నగర్‌లో నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంతో పాటు ప్రారంభోత్సవాలు ఉంటాయన్నారు.

భారీ మెజారిటీ సాధించాలి : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీ సాధించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో నమ్మకంతో గండ్ర వెంకటరమణారెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని దానికి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించి అధికారం చేపడుతుందని, సుమారు 95 నుండి 100 సీట్ల వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవడం ఖాయమని చెప్పారు. ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ఏకకాలంలో 115మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించడం చాలా గొప్ప విషయమన్నారు. రానున్న రోజుల్లో 100 పైగా సీట్లు సాధిస్తామన్నారు. భూపాలపల్లిలో కారు గుర్తుకు ఓటువేసెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. మళ్లీ ప్రజలు రమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ నాయకులు అల్లూరి కుమార్, కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

25,26, 27న రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు, ప్లీనరీ సమావేశాలు

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్



నవతెలంగాణ - ములుగు

డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25, 26, 27 తేదీల్లో హన్మకొండ పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ కోరారు. మంగళవారం సంబంధిత కరపత్రం ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు, యువకులు, విద్యార్థులను నిరంతరం అమలకు నోచుకోని హామీలను ఇస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్న ఉద్యోగాలనోడదీసి అనేక మంది యువకుల్ని బజారుపాలు చేసిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడంలో చూపెట్టే శ్రద్ధ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంలో చూపెట్టడం లేదని అన్నారు. రాష్ట్రంలో కూడా ఉద్యోగాల కోసం అనేకమంది నిరుద్యోగ యువకులు ఎదురుచూస్తున్నారని లక్ష ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు భర్తీ చేయకుండా నోటిఫికేషన్ విడుదల చేయడం లేదన్నారు. మద్యం టెండర్ల మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంలో లేదని అన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు కూడా భర్తీ చేయాలని, వెంటనే డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయ పోస్టులు కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు చంటి సునీల్ బాలు వేణు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నవతెలంగాణ - ములుగు

వేంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన బుర్రి స్వామి బుర్రి రవి, డొక్కల రామచంద్రుతో పాటు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మైస నరేష్, సుదర్శన్‌తో పాటు 20 మంది నాయకులు రమంజాపూర్ గ్రామానికి చెందిన పెండల రాజు,మాదాసు కుమారస్వామి మీసాల మని శంకర్ కాంగ్రెస్ పార్టీ లో మంగళవారం చేరారు. వారికి ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,ములుగు మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ నల్లెల భరత్ కుమార్,జిల్లా కార్యదర్శి పటేటి రమణ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చక్రపురాజు, ములుగు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్,మాజీ వైస్ ఎంపీపీ ఛక్రపుశ్రీనివాస్,ముడి కడుపుల సాంబయ్య,సర్పంచ్ రాంబాబు,ఉప సర్పంచ్ సాదు రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాటారం రెవెన్యూ డివిజన్ పట్ల సీఎం సానుకూలం



నవతెలంగాణ -కాటారం

కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా స్పందించినట్లు భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ తెలిపారు. మంథని బీఆరెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధూకర్‌ను అధికారికంగా ప్రకటన చేయగా పుట్ట మధూకర్‌తో పాటు ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. దీంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్‌కు ఆమె కృజ్ఞతలు తెలిపారు.



గత ప్రభుత్వాలు చేసింది శూన్యం


ఒడిస్సా ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు

నవతెలంగాణ-గోవిందరావుపేట

బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ములుగు నియోజకవర్గానికి చేసిన అభివద్ధి శూన్యం అని ఒడిస్సా ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మదిని తేజ రాజు ఆధ్వర్యంలో మండల పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఒడిస్సా ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు హాజరై మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అధిక మెజారిటీతో బిజెపి ఉండాలని మండల ముఖ్య కార్యకర్తలకు జిల్లా పద్దతికారులకు సూచించారు . బీఆర్ఎస్ అభ్యర్థులను రిలీజ్ చేసిందని, ఇందులో సగానికి సగం మంది అవినీతి అక్రమాలకు పాల్పడినవారేనని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి 90శాతం నిధులు ఇస్తుందని అన్నారు.ములుగు జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీలో కూడా ఈరోజు ఐటిడిలో కోట్లాది రూపాయల నిధులు ఆదివాసులకు అందుతున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే ధనసరి అనసూయ రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని కేంద్ర ప్రభుత్వం నుండి గాని రూపాయి నిధులు కూడా తీసుకొచ్చిన ఘనత లేదని అన్నారు. చెరువులు తెగిపోతే ,మోరీలు కూలిపోతే ప్రాజెక్టులు విరిగిపడితే ఫోటోలకే ఫోజులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలలో పెట్టిన హామీలు నెరవేర్చ లేదన్నారు. రాబోయే రోజులో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ములుగు నియోజకవర్గంలో బీజేపీ గెలుపునకు కృషి చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పాలసీ రీసెర్చ్ ఇంచార్జ్ భూక్య రాజు నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కష్ణవేణి నాయక్, పార్లమెంట్ కో కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం,జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జవహర్,జిల్లా కార్యదర్శికక్ర సాంబశివుడు,మహిళా మోర్చాజిల్లా అధ్యక్షురాలు చంద్రజ్యోతి, జిల్లా కార్యదర్శులు స్వప్న, మండల అధ్యక్షురాలు అంతిరెడ్డి రమాదేవి, జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారపు సురేష్ పాల్గొన్నారు.

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

అస్సాం బీజేపీ ఎమ్మెల్యే సుశాంత్



నవతెలంగాణ -కాటారం

ప్రవాసి ఎమ్మెల్యే సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో అస్సాం ఎమ్మెల్యే, సుశాంత్, జిల్లా అధ్యక్షులు కన్నం యుగదిశ్వర్, మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ అధ్యక్షతన అయ్యప్ప ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. కాటారం, మల్హర్‌రావ్ మండలాలకు సంబందించిన మండల కమిటీ, శక్తి కేంద్ర ఇంచార్జ్ లు, సీనియర్ నాయకులతో పాటు బూత్ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం దాదాపు 100 మంది యువత, మహిళలు బీజేపీ పార్టీలో చేరారు. పసల్ భీమా, ఆయుష్ మాన్ భరత్, అవాస్ యోజన వంటి పథకాలు తెలంగాణలో వస్తే ప్రజలు అందరూ మోదీకి ఓటు వేస్తారని దుర్బుద్ధితో కేసీఆర్ అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాలు త్యాగం చేసి కొట్లాడిన సునీల్ రెడ్డికి 2014 లో టికెట్ ఇవ్వకుండా, డబ్బులకు టికెట్ అమ్ముకున్నారని వ్యాఖ్యానించారు. నిజమైన ఉద్యమ కారుడు సునీల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కాటారం మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు, కో కన్వీనర్ నాంపల్లి రమేష్, ప్రోగ్రామ్ కన్వినర్ ఎడ్ల సదశివ్, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా కార్యాలయ కార్యదర్శి రామకష్ణ, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్ల రెడ్డి, పూసాల రాజేంద్ర ప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ఉవ అధ్యక్షులు గొనె రాజీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళ సాధికారత ఎక్కడ ?


కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్



నవతెలంగాణ- తాడ్వాయి

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కావాలని ఢిల్లీలో దీక్ష చేసిన ఎమ్మెల్సీ కవిత, తన సొంత పార్టీలో మహిళా రిజర్వేషన్ ఏమైందని, సొంత పార్టీలో మహిళా రిజర్వేషన్ ఎందుకు వర్తించలేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ప్రశ్నించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ కోసం ఢిల్లీలో దీక్ష చేసిన కవిత సొంత టిఆర్ఎస్ పార్టీలో ఎంతమంది మహిళలకు అసెంబ్లీ ఎన్నికలలో అవకాశం కల్పించారని మండిపడ్డారు. ఎమ్మెల్యే అభ్యర్థుల జాబి తాలో ఒక ఆరుగురి మహిళలకి స్థానం కల్పిస్తే 33 శాతం రిజర్వేషన్ సరిపో తుందా అని ప్రశ్నించారు. వేరే పార్టీ విషయంలో దీక్షలు చేసే కల్వకుంట్ల కవిత వారి సొంత పార్టీలో మహిళలకు అన్యాయం జరిగితే దీక్ష ఎప్పుడు ప్రారంభిస్తారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీలో 33శాతం అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించి ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, జిల్లా సీనియర్ నాయకులు అరెం లచ్చు పటేల్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ సాంబయ్య, డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి, నాయకులు ముక్తి రామస్వామి, సాధు చక్రపాణి, సూర్యం, శివానంద్, కుంజ నారాయణ, వెంకటేశ్వర్లు, మల్లేష్, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వైద్య శిబిరం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బ్రాహ్మణపల్లి బాలుర ఆశ్రమ పాఠ శాలలో మంగళవారం బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కారం నిఖిల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకుంటూ సరైన వ్యాయామం చేస్తూ రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలోని 52 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లి హెచ్ఈ జయశ్రీ, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం చెక్కులు పంపిణీ



నవతెలంగాణ -ములుగు

గత నెల 26, 27, వ తేదీలలో కురిసిన అతి బారి వర్షాల వల్ల భూర్గుపెట్ గ్రామంలోని మారేడు కొండ చెరువు నకు గండి పడి వరదలో కొట్టుకుపోయిన బండ సారయ్య, బండ సారమ్మ, బండ రాజమ్మ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం కింద ఒక్కొక్కరికి రూ. 5,00,000 చొప్పున మంగళవారం వెంకటాపూర్ తాహాసిల్దార్ కార్యాలయంలో జెడ్పిటిసి గై రుద్రమా దేవి, ఎంపీపీ బుర్ర రజిత, స్థానిక సర్పంచ్, భుర్గుపేట చేతుల మీదగా వ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవో శ్రీనివాస్ ఇతర నాయకులు గై అశోక్, బుర్ర సమ్మయ్య పాల్గొన్నారు.

ఇత్తడి మండపం బహూకరణ

నవతెలంగాణ-మంగపేట

శ్రీ హేమాచల లక్ష్మీనసింహస్వామి వారి ఆలయానికి మంగళవారం రెండు తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడకు చెందిన కపిలవాయి సాయిరత్న కుమార్, భార్గవి దంపతులు శ్రీ హేమాచల లక్ష్మీనసింహస్వామి వారి ఆలయానికి మంగళవారం సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయలు విలువ చేసే ఇత్తడి మండపంను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



బడే నాగజ్యోతికి మంత్రి శుభాకాంక్షలు

ఒక్క నెల జీతం అందించిన మంత్రి, రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కొనసాగుతున్న బడే నాగజ్యోతిని రాబోయే ఎన్నికలలో ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. మంగళవారం రోజు హైదరాబాద్ బంజారా హిల్స్ లోని మంత్రుల నివాసంలోని రాష్ట్ర గిరిజనజ్ స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ని తన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ తన నెల జీతాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి గెలుపు కోరుతూ 3లక్షల 50 వేల రూపాయల చెక్కును ప్రోత్సాహకంగా అందజేశారు. రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి సైతం నెల జీతాన్ని లక్ష50వేల రూపాయల చెక్కును నాగజ్యోతికి అందజేశారు. ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి గెలుపు కోసం తాము వెన్నంటే ఉంటూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సంప్రదాయ పద్ధతి ప్రకారం మంత్రి సత్యవతి రాథోడ్ నూతన వస్త్రాలను నాగజ్యోతికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆర్థికసాయం



నవతెలంగాణ-మహాదేవపూర్

గ్రామంలోని ఆరెకటిక కులానికి చెందిన ఆన్కారి రాజన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కొన్ని సంవత్సరాల క్రితం కూతురు కూడా చనిపోయింది. కాగా ఎవరు లేని అనాథగా మిగిలిపోయిన రాధా బాయ్‌ను మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పరామర్శించి రూ.2000 ఆర్థిక సాయం 25 కేజీల రైస్ బ్యాగ్, నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం మారుతి మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, వెన్నంపల్లి మహేష్, ఫౌండేషన్ మహాదేవ్‌పూర్ మండల్ ఇన్చార్జ్ ఆన్కారి అశోక్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ చింతకింది రాజు, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొడిపాక గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఇంటింటా ప్రచారంనిర్వహించారుఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె శ్రీరంగనాథ్ , కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కొండ్రశంకర్, కొండ్రదీప, కవిత, మహేశ్వరి, రజిత, మౌనిక, రాజేశ్వరి, ఉమ, రమ, మమత, ధను, కుమార్, రఫీ, జావిద్, కిషన్, రమేష్, రంజిత్, లక్ష్మణ్, చింటూ, కిరణ్, మహేష్, అస్లాం, నగేష్, అరవింద్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలి



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పీహెచ్‌సీలో సెకండ్ ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది.ఈ సమ్మెలో భాగంగా మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.అనంతరం వారు మాట్లాడారు. తమకు కాంట్రాక్ట్ పద్ధతి తొలగించి తమను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమలత,రజిత, సంపూర్ణ, శివలీల, ఉష ,శ్రీలత, రాజేశ్వరి, సుమలత, కే హేమలత, టీబీ సూపర్‌వైజర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలని ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని వందలాదిమంది విద్యార్థులతో స్వేరో ఆధ్వర్యంలో అశోక జంక్షన్ లో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్లు విడుదల చేయాలని మరియు అదే విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదివేవారు కావున వారికి స్కాలర్షిప్లు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అతి తొందరలో దయతలిచి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయాలని ఈ సందర్భంగా వెల్తూరి సాయికుమార్ స్వేరో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివకుమార్, ఉల్లేరావు బన్నీ, శ్రావణ్, రజిని, చందు, సిద్ధూ, హరీష్, నరేష్, సురేష్, శీను, రమేష్, వంశీ,బన్నీ, వర్షన్ తదితరులు పాల్గొన్నారు.

కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని కర్ణాటక ఎమ్మెల్యే ఎంఆర్ పాటిల్ విమర్శించారు. బీజేపీ వేలేరు మండల పార్టీ అధ్యక్షులు కాట్రేవుల రాజుయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మె ల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా వేలేరు మండలంలోకి వచ్చిన కర్ణాటక ఎమ్మెల్యే ఎంఆర్‌పాటిల్ మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్లో భాగంగా బిఆర్ఎస్ ప్రభుత్వం మీద, స్థానిక ప్రజాప్రతినిధుల మీద, దళితబంధు, డబుల్ బెడ్ రూమ్, నిరుద్యోగభృతి తదితర విషయాలమీద దుయ్యబడుతూ కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు.

మాజీ మంత్రి, రాష్ట్ర బిజెపి నాయకులు గుండె విజయరామారావు మాట్లాడుతూ దళిత బంధు ఇప్పిస్తామని దళితుల దగ్గరినుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు 3లక్షలు వసూల్ చేస్తున్నారని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆరే చెప్పారు ఆవిషయం నేను అనట్లేదని ఎద్దేవాచేసారు. మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ టి రాజయ్యకు ఎందుకు ముఖ్యమంత్రి టికెట్ కేటాయించలేదో నాకు అర్థం కావట్లేదని అది కెసిఆర్‌కే తెలుసని వ్యంగ్రస్త్రాలు సంధిస్తూ దళిత దొరగా మాకు తెలిసిన కడియంకు టికెట్ కేటాయించడం వంటి చర్యలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. తదనంతరం పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాటిల్, విజయరామారావు, కపిలవాయి దిలీప్‌కుమార్ పార్టీ సంస్థగత విషయాలమీద తదుపరి ఎలక్షన్‌ను ఎదుర్కొనే అంశం మీద కార్యకర్తలకు దశ దిషా నిర్దేశించారు. అనంతరం స్థానిక ఆశ వర్కర్, అంగన్ బడి టీచర్లతో కలిసి సామూహిక భోజనంచేసారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, అసెం బ్లీ కన్వీనర్ అయిలోని అంజిరెడ్డి,బీసీ మోర్చా జిల్లా నాయకులు గాజుల సంపత్, అసెంబ్లీ కో కన్వీనర్ గురిజాల వీరన్న,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లకావత్ రవి, కీర్తి సురేష్, మాలోతు రాజు,రాజమౌళి, సీత సంపత్,కూరపాటి రాజేంద్రప్రసాద్, మరుపాక కోటి, ముద్దసాని వీరన్న,ఇనుగాల దామోదర్ రెడ్డి,శివరాత్రి మహేష్, మురావత్ రాజు,కన్నెబోయిన అనిల్, మ్యాక సుదర్శన్,పసుల రాజేందర్,శ్రీనివాస్, ఆదరి అఖిల్, మహేష్,శ్రీకాంత్,జల్తారీ సురేష్, , మల్లేష్, బధ్రు, విజయ్, చందు, రాజు,మరుపాక నవీన్, మరు పాక సందీప్,జంపాలు,వీరయ్య, తిరుపతిలు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, మైనారిటీల అభివద్ధి కోసం సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.మండలంలోని పత్తిపాక గ్రామంలో మంగళవారం శాయంపేట మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ హైమత్‌కు మంజూరైన రూ.1 లక్ష రూపాయల మైనార్టీ చెక్కును గండ్ర దంపతులు లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజులలో ముస్లిం సోదరులందరికీ మైనార్టీ బంధ్ ద్వారా 1 లక్ష రూపాయలు 100శాతం సబ్సిడీతోరుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని దమ్మన్నపేట గ్రామ యాదవ రైతులకు 12 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయడం జరిగినది గ్రామంలో ఇప్పటివరకు రెండు విడుతలుగా 24 యూనిట్లను పంపిణీ చేసినట్లు వెటర్నరీ డాక్టర్ దీపిక తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాణి రఘుపతి రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, మాజీ సర్పంచ్ పాండవుల బిక్షపతి, దుబాసి నవీన్, గాలి సత్యం ,గాలి కొమురయ్య ఇతర యాదవులు పాల్గొన్నారు.

రంగు ప్రణయ్‌కి ఎమ్మెల్యే అభినందనలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన డాక్టర్ రంగు ప్రణయ్‌గౌడ్‌కు ఈనెల 13న అదిలాబాద్ జిల్లాలోని రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌మెడికల్ సైన్స్ కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్‌సైన్స్ వారు 2017 బ్యాచ్‌కు గాను ఎంబీబీఎస్ పూర్తి చేసి పట్టా పొందిన సందర్భంగా మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్ తల్లిదండ్రులు రంగు కుమార్,రజిత, పర్వతగిరి బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జీవన ఎరువులతో తెగుళ్ల నివారణ



నవతెలంగాణ-శాయంపేట

భూమిలో ఉన్న జీవన ఎరువులతో తెగుళ్ల నివారణ జరుగుతుందని ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ క్షేత్ర సిబ్బంది షేక్. గౌస్ అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో మంగళవారం నేల పునరుత్పాదక వ్యవసాయంలో భాగంగా ఎల్జిరైతుల సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా గౌస్ పాల్గొని మాట్లాడుతూ ట్రైకొడర్మ లాంటి జీవసంబంధ ఎరువులు, అగ్గి తెగులు, వేరుకుళ్ళ, ఎండు తెగుళ్ల నుండి పంటను కాపాడుకోవచ్చని అన్నారు. అనేక రకాల రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం వల్ల నేలలో సేంద్రియ కర్బనం తగ్గి, తెగుళ్ల వ్యాప్తి చెందే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్టల. సంజీవయ్య, రైతులు పిట్టల.రాజయ్య, చిలుకల. సుధాకర్, పెద్దిరెడ్డి. తిరుపతిరెడ్డి, తాల్ల.వంశీ, గోగుల.రాజిరెడ్డి,అబ్దుల్, ప్రజ్వల్ సిబ్బంది పాల్గొన్నారు.

సతిపేరుతో పతి పెత్తనం



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని జోజిపేట గ్రామంలో సర్పంచ్ భర్త ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ గ్రామ అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని సతికి బదులు పతి పెత్తనం తారాస్థాయికి చేరడంతో మంగళవారం పలువురు గ్రామస్తులు,వార్డు సభ్యులు కలిసి తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతిలో ఉన్న చెట్లను సర్పంచ్ భర్త తొలగించారని నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే జోజిపేట నారాయణ తండా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఆంద్ర విజయ రాణి 2019లో ఎన్నికయింది జిపి పాలకవర్గ సిబ్బంది పాలనను కొనసాగించారు. రెండు సంవత్సరాల నుంచి సర్పంచ్ భర్త ఆంద్ర బాల జోజి పాలకవర్గంతో పనిచేయకుండా ఇష్టారాజ్యాంగా చేస్తూ అభివృద్ధి పనులు చేపట్టకపోవడం గ్రామపంచాయతీ చెందిన తీర్మాన పుస్తకం, ఇతర పుస్తకాలు అభివృద్ధి పనులు చేయడం లేదని సిబ్బందిని తన సొంత పనులకు వాడుకుంటున్నారని, అభివృద్ధి పనులు చేయడం లేదని ఆరోపిస్తూ, గ్రామ సర్పంచి భర్త ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ ఎలాంటి తీర్మానాలు లేకుండా ఐదు సంవత్సరాల క్రితం నాటి పల్లె ప్రకతి వనాన్ని చెట్లను తొలగించి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ముగ్గు పొయ్యడం ఏమిటని గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలంలో ముగ్గు పోయకుండా, పల్లెప్రకృతి వనంలో ముగ్గుపోయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తు న్నారు. ఈ విషయంపై త్వరలో జిల్లా కలెక్టర్కు ఫి ర్యాదు చేస్తామన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీ అభివద్ధికి పాటుపడేలా కషి చేయాలని వారు ఆరోపించారు.

ఈ నిరసన కార్యక్రమంలో నాగోతు దానయ్య నాగోతు శోభారాణి, బాదావత్ సురేష్, బానోతు రవి, లావుడియా చంద్రు, చంద్రు, బాదావత్ కీమా వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడదకు శాశ్వత పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-మట్టెవాడ

వీధి కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున శాశ్వత పరిష్కారానికి వచ్చే కౌన్సిల్ సమావేశం లో మాట్లాడతానని 40వ డివిజన్ కార్పొరేటర్ మారుపళ్ల రవి అన్నారు. డివిజన్లో కుక్కల బెడతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లుగా పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో మునిసిపల్ సిబ్బందినీ పిలిపించి కుక్కలను బంధించ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో 6 నుండి 10 వరకు గుంపులు గుంపులుగా కుక్కలు సౌర విహారం చేస్తుండడంతో చిన్నపిల్లలు ముసలి వాళ్ళ భయభ్రాంతులకు గురి అవుతున్నారని రోడ్డుపై నడవాలంటే జంకుతున్నారని అన్నారు. ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో మున్సిపల్ సిబ్బందితో కుక్కల పట్టివేత కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. గ్రామ సింహాల స్వైర విహారల నుండి ప్రజలను రక్షించేందుకు శాశ్వత పరిష్కారానికి వచ్చే కౌన్సిల్లో మాట్లాడతానని అన్నారు ఈ కార్యక్రమం మరుపల్ల గౌతమ్, మంద మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికలలో అన్ని పార్టీలు 55 శాతం బీసీలకు కేటాయించి, ముఖ్యమంత్రిగా బీసీనే చేయాలని తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాస్ జాయింట్ యాక్షన్ కమిటీ అనుమకొండ జిల్లా జనరల్ సెక్రెటరీ తోగరు రాజేంద్రప్రసాద్ అన్నారు. అన్ని పార్టీలు రానున్న ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ 55 శాతం కేటాయించాలని కోరుతూ మంగళవారం సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరామ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తొగరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అధిక జనాభా కలిగిన బీసీలకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందని, తెలంగాణలో త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలలో 55శాతం బీసీలకు కేటాయించి బీసీలను ముఖ్యమంత్రిగా ప్రకటించాలని, అన్ని రిజర్వేషన్లతో పాటు 50 స్థానాలలో బీసీలకు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. తమ డిమాండ్లను అమలు చేయకపోతే ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొన్నం వెంకటేశ్వర్లు, బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడారి రమేష్, సభ్యులు నరేష్, సునీల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

నవతెలంగాణ-దుగ్గొండి

కురిసిన అకాల వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాటిని అరికట్టాలని కోరుతూ పివైఎల్ ఆధ్వర్యంలో మంగళవారం దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించి వైద్యాధికారి కిరణ్ రాజుకు వినతిపత్రం సమర్పించారు. గ్రామాల్లో నీటి నిల్వలు ఉండటంవల్ల పారిశుద్ధ పనులు లోపించడంతో, అనేక రకాల దోమలు వ్యాపించి, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటివాదులు ప్రబలే అవకాశం ఉండి, ప్రజలు అనారోగ్యం పాలవుతారని గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలను రోగాల నుండి రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ ఉపాధ్యక్షులు రఘుశీల సుమన్, అఖిలభారత రైతు కూలి సంఘం డివిజన్ అధ్యక్షుడు జక్కుల తిరుపతి, పవన్, సాయి, నాగార్జున, రమేష్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొంగంటి లక్ష్మయ్యను ప్రభుత్వం ఆదుకోవాలి

గొర్రెలమందపై కుక్కల దాడి 20 గొర్రెలు మృతి





నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంటాత్మకూర్ గ్రామంలో గొర్రెల కాపరి కొంగంటి లక్ష్మయ్య గొర్రెల మందపై రాత్రి సమయంలో ఊర కుక్కలు దాడి చేయగా 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. అతనికి సుమారు రూ.2లక్షల నష్టం వాటిల్లింది. గ్రామంలో ఊర కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండనక వాననక గొర్రెల పెంపకం పైన ఆధారపడి జీవిస్తున్న లక్ష్మయ్య కుటుంబం కుక్కల దాడితో రోడ్డున పడింది. స్థానిక పాలకులు లక్ష్మ య్య కుటుంబాన్ని ఆదుకోవాలని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏషబోయిన సాంబయ్యయాదవ్, తెలంగాణ యాదవ మహాసభ హన్మకొండ జిల్లా అధ్యక్షులు వంగ రమేష్ యాదవ్ పాలకులను కోరారు. కంటాత్మ కూర్ గ్రామంలో160 కుటుంబాలు తెలంగాణ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే కనీసం యాదవుల సమస్యలు పరిష్కారం చేయడంలో పాలకులు చిన్న చూపు చూడడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గొర్రెల కాపరులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరితే తను వ్యాపారం కోసం రోడ్డు వేసుకొని ప్రభుత్వ ధనాన్ని తన అవసరాలకు వాడుకున్న పాలకులు ప్రజల అవసరాలకు నిధులు మంజూరు చేయకుండా పోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గొర్రెల కాపరి లక్ష్మయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని అలాగే యాదవుల సమస్యలు పరిష్కరించాలని రమేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మామిండ్ల ఓదెలు, తొట్ల మల్లయ్య, సామాజి సాంబయ్య, కొంగంటి మధుకర్, కొంగంటి సాంబయ్య, లక్ష్మయ్య, కొనుపుల రాజయ్య, గాదం సమ్మయ్య, గడల మల్లయ్య అలాగే గ్రామ యాదవులు పాల్గొన్నారు.

దాస్యంకు శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-హనుమకొండ

మరోసారి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా మంగళవారం హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. దాస్యం కు టికెట్ ఖరారు కావడంతో అభిమానులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం చీఫ్‌విప్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నగుర్ల వెంకటేశ్వర్లు, కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



నవతెలంగాణ-ఆత్మకూర్

మరో మూడు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో పాటు ఉద్యమకారుడు నాగూర్ల వెంకటేశ్వర్లకు టికెట్ ఇవ్వాలన్న ఉద్యమకారుల వాదన నేపథ్యంలో గత కొంతకాలంగా నెలకొన్న ఉత్కంఠకు పార్టీ అధినేత కెసిఆర్ తెరదించారు. సోమవారం ప్రకటించిన పార్టీ అభ్యర్థుల జాబితాలో పరకాల నుండి చల్లా ధర్మారెడ్డి పేరును ప్రకటించడంతో మంగళవారం ఆత్మకూర్ వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి రంగులు చల్లుకొని సంబురాలు జరుపుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోట్ల రూపాయల నిధులు తెచ్చి పరకాల నియోజకవర్గాన్ని అభివద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగ నిలుపారని కొనియాడారు.రానున్న ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. టికెట్ కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్,కేటీఆర్ లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సంబరాలలో బిఆర్ఎస్ నాయకులు మార్క రజనీకర్,మాజీ ఏఎంసి చైర్మన్ కంతాల కేశవరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్,పెరుమాండ్ల బిక్షపతి,వేముల నవీన్, గ్రామ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రవీణ్ రెడ్డి,కాకాని శ్రీధర్,మాదాసి రాజు,నాగెల్లి రాజు, రాజేష్,వేల్పుల గణేష్ వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినయ్ భాస్కర్‌కి టికెట్ బీజేపీ గెలుపు సులువు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దాస్యం వినయ్ భాస్కర్ పేరు ను ప్రకటిం చడంతో బీజేపీ గెలుపు సులువైందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ఎన్జీఓస్ కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో మంగళవా రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినయ్‌భాస్కర్ రూ.2వేల కోట్ల రూపాయలు అక్రమంగా కూడబె ట్టారు అని ఒకప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారానికి డబ్బులులేని వినయ్‌భాస్కర్‌కు ఇన్నికోట్లు ఎలా వచ్చాయని, వరంగల్ అభివృద్ధిపై వినయ్ భాస్కర్ చర్చకు సిద్ధమ అని ఎప్పుడు ఎక్కడ అనేది చెప్తే తాము కూడా రావడానికి సిద్ధం అని అన్నారు. వినయ్ భాస్కర్ ఇన్నాళ్ళ దోచుకున్న సొమ్మును ఈ ఎన్నికల్లో ప్రజలు పట్టుబట్టి వినయ్ నుండిగుంజుకోవాలి అన్నారు. బీఅరెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుం దని, ఓటమి భయంతో కేసీఆర్ రెండు స్థానాల్లో పోటీ చేస్తున్నారన్నారు. ఓటమి భయంతో నే గజ్వేల్ నుండి కామారెడ్డి కి పారిపోయారు అన్నారు. సీఎం పరిస్థితి ఇలా ఉంటే బి ఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రుల పరిస్థితి ఏంటి అని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు నిరంజన్, 2 వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, 58 డివిజన్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, , రవీందర్ రెడ్డి, శ్రావణ్ యాదవ్, రవీందర్ రెడ్డి, నల్లా రమేష్, రూప్ సింగ్ లు పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమ అభ్యర్థిత్వానికి జంగా దరఖాస్తు

నవతెలంగాణ-కాజీపేట

రానున్న తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించాలని కోరుతూ హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎలక్షన్ స్క్రీనింగ్ కమిటీ కి మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి దరఖాస్తు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రాజాలి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, కాంటెస్ట్ కార్పోరేటర్ సందెల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పేరుతో మోసం చేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటే



నవతెలంగాణ-ఆత్మకూర్

సంక్షేమ పథకాల పేరుతో మోసం చేయడం బిఆర్ఎస్ నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం విమర్శించారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ అనాముకులు ఎందుకు పనికి రాని వారిని పార్టీలో చేర్పించుకొని వారికి ఇతర పార్టీల రంగు పూయడం ఎంతవరకు సమం జసం అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భతి ఇస్తామ ని మాయ మాటలు చెప్పి ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకుల మాయ మాటలు నమ్మి మళ్ళీ మోసపోతే గోసప డుతామ న్నారు.సంక్షేమ పథకాలు అందిస్తామని మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారని వాళ్లను నమ్మవద్దని యువత బిఆర్ఎస్ నాయకులని తరిమికొట్టి ఎన్నికల్లో టిఆర్ఎస్ ను భూస్థాపితం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కో కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఓబిసి మండల అధ్యక్షులు వెల్దే సదానంద, ప్రధాన కార్యదర్శి బయ్య పైడి,మాలగం తదితరులు పాల్గొన్నారు.

ఆరూరిని కలిసిన కార్పొరేటర్, పార్టీ శ్రేణులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నిన్న ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా మూడవ సారి బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా శాలువా పులమొక్క తో సత్కరించిన 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు డివిజన్ అధ్యక్షులు ఆటికం రవిందర్ ఎర్రగుట్టగుట్ట దేవస్థాన చైర్మన్ చింతల లక్ష్మణ్ గ్రామ శాఖ అధ్యక్షులు రాయికంటి సురేష్ ప్రధాన కార్యదర్శి నయకపు శ్రీనుగ-డివిజన్ ఉపాధ్యక్షులు సంఘాల చిన్న రయికంటి సుధాకర్, యూత్ నాయకులు గుంజ సాయిదేషిని భరత్ సీనియర్ నాయకులు ముచ్చ వెంకటస్వామి, సమ్మయ్య, పోగుల రమేష్ నమిండ్ల రవీందర్ శ్రీనివాస్ రెడ్డి - బూర రామకృష్ణ, చింతల రవి రాజు మెరుగు సంఘాల మొగిలి సంఘాల అనిల్ డీజే అనిల్, గడం భరత్, కర్ణాకర్, మహిళ నాయకురాలు పార్టీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపినారు.


బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం తప్పదు

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పల్లెనిద్ర పేరుతో ప్రజలను మభ్యపెట్టి రాబోయే ఎన్నికలలో లబ్ది పొందడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రజలు అధికార పార్టీ చెబుతున్న మాయ మాటలు నమ్మరని, రాబోయే ఎన్నికలలో ప్రజల చేతిలో ఓటమి తప్పదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెలలో కురిసిన భారీ వర్షాలకు రైతులు వేసుకున్న పంటలు వరదలతో, ఇసుక మేటలు పెట్టి ముంపునకు గురి అయ్యి తీవ్రంగా నష్టపోయార మండలంలోని లోతట్టు ప్రాంతాలలో పేద బడుగు, బలహీనవర్గాల ప్రజల ఇండ్లు నీట మునిగి వారి నిత్యవసర సరుకులైన బియ్యం, ఉప్పు, పప్పు, నిత్యవసర వస్తువులు నీటమునిగి నష్టపోయిన పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఇవాళ ఓట్ల కోసం కొత్త నాటకానికి తెరలేపడం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికల లబ్ది కోసం ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో అధికార బీఆర్ఎస్ కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావే శంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల రమేష్, చిందం రవి, వలి హైదర్, రఫీ, ఐరబోయిన రాజు, నరేష్ రెడ్డి, జగన్, కొమ్ముల విష్ణు, సంపత్, గడిపే కుమార్ స్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబరాలు

దామెర : బిఆర్ఎస్‌అభ్యర్థిగాచల్లాధర్మారెడ్డిని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో ధన్యవాదాలు తెలుపుతూ బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు గండు రాము, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, పొలం కపాకర్ రెడ్డి ,దాడి మల్లయ్య ,పున్నం సంపత్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ములుగులో నాగజ్యోతి విజయాన్ని

సీఎం కేసీఆర్‌కి బహుమానంగా ఇద్దాం

తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ బడే నాగజ్యోతి పేరు ప్రకటించడంతో ఆమెకు తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి బిడ్డ అయిన నాగజ్యోతి ఎన్నికల ఖర్చుల కోసం తన వంతు సాయంగా తన నెల జీతం రూ.1.50 లక్షల చెక్కును రాష్ట్రమంత్రి సత్యవతిరాథోడ్ సమక్షంలో అందించారు. ములుగు ప్రజల ఆశీర్వాదంతో నాగజ్యోతి ఎమ్మెల్యే అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. నాగజ్యోతి పేద కుటుంబంలో పుట్టి పెరిగిందని, కటిక పేదరికాన్ని చూసిన ఆమె ప్రభుత్వ స్కూళ్లలో, హాస్టల్లో చదువుకుందని, ఎన్నో కష్టాలకోర్చి నిలబడిందని ఆయన అన్నారు. అమ్మానాన్న కూడా లేని ఆమెకు నియోజకవర్గ ప్రజలే అమ్మానాన్నలై, అన్నాదమ్ములై, అక్కాచెల్లెళ్లై అండగా నిలబడాలని సతీష్ రెడ్డి కోరారు. పేదింటి బిడ్డ, అందులోనూ మహిళ రాజకీయాల్లోకి రావడం చాలా అరుదని, కానీ నాగజ్యోతి సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతో కష్టపడుతున్నారన్నారు. కాల్వపల్లి సర్పంచ్ గా గెలిచి, ప్రతీ ఒక్కరి ఇంటి బిడ్డగా పనిచేశారన్నారు. ఆ తర్వాత ప్రజల ఆశీస్సులతో తాడ్వాయి జడ్పీటీసీగా గెలిచి, ప్రస్తుతం జడ్పీ చైర్ పర్సన్ గా జిల్లా ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. ప్రజాసేవపై మక్కువ ఉన్న నాయకురాలు అని, మరింత ఉన్న పదవులు ఇస్తే మరింత బాగా పనిచేస్తారనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ కాబట్టే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారన్నారు. ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ నుంచి జడ్పీ చైర్ పర్సన్ స్థాయికి ఎదిగిన నాగజ్యోతికి ములుగు నియోజకవర్గ ప్రజలంతా అండగా ఉండి, తమ ఇంటి బిడ్డగా భావించి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు. పేదింటి బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ ప్రకటించిన కేసీఆర్ కు విజయాన్ని బహుమానంగా ఇద్దామని ములుగు ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు.



బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలంలోని మహమ్మద్ గౌస్ పల్లి గ్రామానికి చెందిన మచ్చిక బాబు సతీమణి మచ్చిక పద్మ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ఇదే గ్రామానికి చెందిన ఎక్కటి మోహన్ రెడ్డి,గుజ్జేటి జనార్ధన్‌లు ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని,బండారు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జంజీరాల దేవయ్య సతీమణి జంజిరాల బతుకమ్మ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క మంగళవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లె ల భరత్ కుమార్, నాయకులు మేకల ప్రశాంత్ స్థానిక సర్పంచ్ గోల్కొండ శైలజ సురేష్,ఉప సర్పంచ్ తిప్పరపు కిషన్,గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పు మొగిలి,రాజన్న,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్, ముంజాలకుమారస్వామి, రాజన్న,జంపాల మధు,యూత్ అధ్యక్షులు తోట బాలకష్ణ, విజయ్,మహబూబ్, మల్లయ్య,సుమన్, రవి శంకర్,దేవేందర్, రమేష్,రఘు,కిరణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



పుట్ట మధుకు రాజకీయ సమాధి తథ్యం

కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య

నవతెలంగాణ -మహాదేవపూర్

పుట్ట మధుకు మంథని నియోజకవర్గ ప్రజలకు రాజకీయ సమాధి కట్టడం తథ్యం అని కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య అన్నారు. మంగళవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. తన డబ్బు సంచుల రాజకీయం మంథని ప్రాంతంలో పని చేయదని, జనం మెచ్చిన నాయకుడినే ఎన్నుకున్నారని అన్నారు. పుట్ట మధుకర్ నేటికీ నియోజకవర్గ ప్రజలను పీల్చి పిప్పిచేస్తున్నారని అన్నారు.

40 సంవత్సరాల పాలనలో ఏ రోజు ఈ నియోజకవర్గంలో హత్యలు జరగలేదని, నాలుగు సంవత్సరాల పాలనలో లెక్కలేని హత్యలు జరిగాయని అన్నారు. అది కూడా దళిత బిడ్డల హత్యలు అన్నారు. అందుకే ప్రజలు నాలుగు సంవత్సరాలు అధికారం ఇస్తే నరకయాతన చూపించాడని అన్నారు.

40 సంవత్సరాలలో 20 సంవత్సరాలు పాలేరుగా పని చేసి వెన్నుపోటు పొడిస్తే ఊరుకున్నామని, నేడు సహించేది లేదని అన్నారు. పుట్ట మధుకర్ రాజకీయం ఇక శూన్యమన్నారు. నిన్నటి వరకు రాత్రంతా బీఆర్ఎస్ భవన్ లో రూ.100 కోట్లు ఖర్చు పెట్టుకుని టికెట్ సాధించి తెల్లవారు జామున విమానంలో చత్తీస్గడ్‌లో ఉన్న తన కూతురు దగ్గరకు వెళ్లాడని అన్నారు. ఈ నాటకాలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. మంథని నియోజకవర్గానికి ఎన్నటికైనా శ్రీధర్ బాబే ఎమ్మెల్యే అని అన్నారు. నియోజకవర్గానికి దిక్సూచి కూడా ఆయనే అన్నారు.

దస్తావేజు లేకరులపై వరుస కథనాలు రాయడం సరికాదు

దస్తావేజ లేకర్ల సంఘం

నవతెలంగాణ- ములుగు

ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దస్తావేజు లేఖరులపై రెండు పేపర్లో వస్తున్న వరుస కథనాలను నిరాధారణమైనవని ములుగు దస్తావేజు లేఖర్ల సంఘం నాయకులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ మేము దస్తావేజు లేఖరులు గా జీవనోపాధి కోసం అటు కొనుగోలుదారులు, అమ్మకందారులకు దస్తావేజులను తయారు చేసి ఇస్తున్నామనీ, ఇది కేవలం కుటుంబ పోషణకు చేస్తున్న చిరు ఉపాధి మాత్రమే అని అన్నారు. కావాలనే కొంతమంది వ్యక్తులు దస్తావేజులేఖరుల పట్ల తప్పుడు వైఖరితో ఆరోపణలు చేస్తున్నారనీ, సమాజంలో ఒక్కొక్కరు ఒక్కో రకమైన వత్తిని కొనసాగిస్తుంటా రన్నారు. కేవలం మన రాష్ట్రమే కాదు అన్ని రాష్ట్రాలలో దస్తావేజు లేఖరులు వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారు కానీ ములుగు సబ్ రిజిస్టర్ కార్యాలయం దస్తావేజు లేఖరుల పట్ల తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు అని అన్నారు. ఈ కథనాలను దస్తావేజులేఖరుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పుల బిక్షపతి, ఎం నవీన్, విశ్వనాథ్, సుజాత, మహేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.





ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మండలం లోని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, ఆరోగ్య ఉపకేంద్రం అంబట్‌పల్లి, ఎనకపల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వ ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. జ్వర పిడితులకు రక్త నమూనాలు సేకరించారు. రాపిడ్ టెస్ట్ పరీక్షలు చేసి తగిన మందులు పంపిణీ చేశారు. వివిద రుగ్మతలతో బాధపడే వారికి దగ్గు, సర్ది, తలనొప్పి, ఒంటినొప్పులతో బాధ పడేవారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలోని వీధుల్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న నీటి నిల్వలను తొలగించాలన్నారు. ఇండ్లల్లో ఉన్న కుండలు,గోళాలు,డ్రమ్ములు, అన్నింటిని వారంలో రెండు సార్లు శుభంగా కడిగి ఆరబెట్టుకోవాలన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఏదేని ఆరోగ్య సమస్యలు సంభవిస్తే గ్రామ ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తమ్మడి.కిష్టయ్య, వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ యండి.మాశూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ కె.సత్య నారాయణ, జే.సుజాత, ఎఎన్ఎం బి.లావణ్య, రెండవ ఏఎన్ఎం బి స్వప్న ఆశ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ స్వాగతం పలుకుదాం

బీఆర్ఎస్ మండల నాయకులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-మహాదేవపూర్

బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపికైన పుట్ట మధుకర్‌కు ఆత్మీయ స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ శ్రేణులు తరలి రావాలని బీఆర్ఎస్ మండల నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడారు. మంథని నియోజక వర్గంలోని సభితం వద్ద జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్‌కు ఆత్మీయ స్వాగతం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు హాజరు కావాలని పేర్కొన్నారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పుట్ట అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని. ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకి దరఖాస్తు చేసుకోవాలనిజిల్లా విద్యాశాఖ అధికారి యస్. రామ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ జయంతి , జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయుల నుంచి అవార్డులకి అర్హత గల ఉపాధ్యాయులు ఈ నెల 28 లోపు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు .మండల కార్యాలయంలో సమర్పించిన దరఖాస్తులను మండల విద్యాశాఖ అధికారులు ఈ నెల 29 న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరాలకి డిసిఇబి అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య ను 9493041014 ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

విగ్రహాలు పెట్టి మహనీయులను గౌరవించారు

నవతెలంగాణ-మహాదేవపూర్

నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాలు పెట్టి గౌరవించిన ఘనత పుట్ట మధుదే అని ఎడపల్లి ఉపసర్పంచ్ చేకుర్తి శ్రీనివాస్ అన్నారు. గత 40 సంవత్సరాల లో జరగని అభివృద్ధిని నాలుగు సంవత్సరాల కాలంలో చేసి చూపించారని తెలిపారు. గెలిచిన ప్రతి సారి ప్రజల సమస్యలను గాలికొ వదిలేసి విలాసవంతమైనజీవితం గడపడానికి అలవాటు పడ్డారని ఇలాంటి వారికి మళ్లీ ఓటు అడిగే హక్కు లేదని తెలిపారు. పుట్ట మధు తన తల్లి పుట్ట లింగమ్మ పేరిట చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి ఎందరో పేదలకు సహాయ సహాకారాలు అందించే కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో శ్రీధర్ బాబును ప్రజలు సమాధి చేసే సమయం ఆసన్నమైందని తెలిపారు